Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4 సంచిక : 118
పేజీలు - 8 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు



## సమాజ సేవే పోలీసుల ఊపిరి



2లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## సీఎం పదవిపై నాకు ఎటువంటి
# ఆలోచనలు లేవు

- కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీకి బానిసలు
- గత ఎన్నికల్లో కంటే ఎక్కువ స్థానాలు గెలుస్తాం
- కేసీఆర్ నాయకత్వంపై ధృడమైన విశ్వాసం ఉంది
- కాంగ్రెస్‌కు 40 చోట్ల అభ్యర్థులు లేరు
- బీజేపీ యుద్దానికి ముందే చేతులు ఎత్తేశారు
- బీజేపీ అభ్యర్థులు ఈసారి 110 చోట్ల డిపాజిట్ కోల్పోతారు
- మీడియాతో ఇష్టాగోష్టిలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్,అక్టోబర్21 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవిపై తనకు ఎలాంటి పిచ్చి ఆలోచనలు లేవని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు దిల్లీకి బానిసలని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో వచ్చిన 88 కంటే ఎక్కువ స్థానాలు గెలుస్తామని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. అక్కడో ఇక్కడో ఎమ్మెల్యేలపై చిరుకోపం ఉన్నా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపై ఉన్న ధృడమైన విశ్వాసం ఉందని తెలిపారు. మీడియాతో ఇష్టాగోష్టిగా ఎన్నికలు, విపక్షాలపై మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసి 60 రోజులైందని.. బీ ఫారాల పంపిణీ కూడా పూర్తవుతుందని తెలిపారు. ప్రచారంలో ముందున్నామన్న కేటీఆర్.. ఫలితాల్లోనూ ముందే ఉంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు 40 చోట్ల అభ్యర్థులు లేరని.. బీజేపీ యుద్దానికి ముందే చేతులు ఎత్తేశారని విమర్శించారు. బీజేపీ అభ్యర్థులు ఈసారి 110 చోట్ల డిపా జిట్ కోల్పోతారని విమర్శించారు. కాంగ్రెస్

మిగతా 2లో..

## రాష్ట్రాభివృద్ధిపైనే
# కెసిఆర్ దృష్టి

- పగసాధించి వుంటే రేవంత్ జైలులో ఉండేవాడు
- చెరుకు సుధాకర్ చేరడం ఆనందంగా ఉంది
- తెలంగాణభవన్‌లో మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్,అక్టోబర్21 : పని తనమే తప్ప పగతనం లేని నాయకుడు కేసీఆర్ అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. నిజంగా కేసీఆర్‌కు పగ ఉంటే ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి ఎప్పుడో జైల్లో కూర్చునేవాడు. కేసీఆర్ ఎంతసేపు ప్రజలకు ఏం చేయాలో ఆలోచిస్తారని హరీశ్‌రావు స్పష్టం చేశారు. మంచినీళ్లు, కరెంట్, ప్రాజెక్టులు ఎలా ఇవ్వాలో కేసీఆర్ ఆలోచించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌కు పని మీద, ప్రజల మీద ధ్యాస, అట్టడుగు వర్గాలపై ప్రేమ. నా రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆలోచించే నాయకుడు కేసీఆర్. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను మూడోసారి గెలిపించుకోవాలి. ఇవాళ రాష్ట్రం సంతోషంగా సుభిక్షంగా ఉందంటే దానికి కారణం కేసీఆర్. కేసీఆర్ ఉన్న తొమ్మిదిన్నరేండ్లలో కరువు, కర్ఫ్యూ లేదు. కాంగ్రెసోళ్లు వస్తే కరువులు, కర్ఫ్యూలు తప్పకుండా వస్తాయని హరీశ్‌రావు హెచ్చరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా హరీశ్‌రావు ప్రసంగించారు. సుధాకర్ అన్న సొంతింటికి రావడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగంలో ఉండి, కరుడుగట్టిన ఉద్యమకారుడిగా పని చేశారు. తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డవారు. ఇవాళ బాగా ఆలోచించి ఈ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వం ఉంటేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని నమ్మి, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరారని హరీశ్‌రావు తెలిపారు. ద్యమకారులపై తుపాకీ గురి పెట్టిన వ్యక్తి.. ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డేమో ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయారు. వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి. తన ప్రాణాన్ని సైతం ఇవ్వడానికి సిద్ధపడ్డ నేత కేసీఆర్ అని తెలిపారు. నిన్న మొన్న రాహుల్ గాంధీ వచ్చిండు.

మిగతా 2లో..

## గద్దర్ కుమార్తె వెన్నెల కంటోన్మెంట్ నుండి పోటీ కాంగ్రెస్ టిక్కట్టుకి విజ్ఞప్తి



హైదరాబాద్ అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : 'కాంగ్రెస్ టిక్కెట్' కోసం పోటీ పడుతున్న వెన్నెల తన తండ్రి గద్దర్ వారసత్వాన్ని గౌరవిస్తానని, కాంగ్రెస్ నుండి పోటీ చేయాలని ఉందని, టిక్కట్టు ఇస్తామని చెప్పినా, ఇంకా ఎలాంటి సూచనలు అందలేదని, కానీ కంటోన్మెంట్ అసెంబ్లీ సీటుకు పోటీ చేస్తానని వెన్నెల చెప్పారు. తెలంగాణలో ఎన్నికలు మరో నాలుగు వారాల్లో జరుగనున్న తరుణంలో, అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు, మాటతత్వ బిజేపి కి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు ముస్లిం వర్గాలు వోటు వేయకపోవచ్చనే ఆశతో, కాంగ్రెస్ ఈ వర్గాలను ఆశ్రయించడం ద్వారా రాజకీయ ఆటను ప్రారంభించిందని భావిస్తున్నారు. తన భర్త ఆశయాలను, వారసత్వాన్ని కొనసాగిస్తామని గద్దర్ భార్య విమల కూడా తెలిపారు. ఈ గేమ్ ప్లాన్‌లో భాగంగా, ఎస్సీ రిజర్వ్‌డ్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ టికెట్ కోసం దివంగత విప్లవ వీరుడు, ఉద్యమకారుడు, జానపద గాయకుడు, ప్రియతముడైన గుమ్మడి విట్టల్ రావునే గద్దర్ కుటుంబ సభ్యుడిని ముందుకు తీసుకురావాలని కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. మీడియాలో కొన్ని చిట్-చాట్‌లు గద్దర్ కుమార్తె వెన్నెల, ఆమె సోదరుడు సూర్యం కంటే ముందంజలో రెండు నెలల క్రితం ఆలోచించింది. శనివారం రోజున విలేఖరులతో మాట్లాడుతూ, స్థానిక ద్రాక్షపండు నుండి ఈ సంభావ్య అభ్యర్థిత్వం గురించి తెలుసుకున్నానని, ఇంకా కాంగ్రెస్ శిబిరం నుండి ఎటువంటి అధికారిక సమాచారం రాలేదని వెన్నెల తెలిపారు. తమ కుటుంబం టికెట్ కోసం పోటీలో ఉన్నందని తెలుపుతూ, గద్దర్ వారసత్వాన్ని కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అనుమతి ఇస్తే ఎన్నికల బరిలోకి దిగేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.కాంగ్రెస్ తమకు టిక్కెట్ ఇస్తే రాజకీయ రంగంలోకి దూకడానికి తాను మరియు ఆమె సోదరుడు ఇద్దరూ పోటీపడుతున్నారని వెన్నెల

మిగతా 3లో..

## గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు
### టీవీ-డీ1 పరీక్ష విజయవంతం
### 'గగన్‌యాన్'కి మరింత చేరువయ్యాం
### ఇస్రో ప్రయోగంపై ప్రధాని మోడీ ప్రశంసలు



శ్రీహరికోట,అక్టోబర్21 : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు పడింది. ఇస్రో తొలి పరీక్ష 'టెస్ట్ వెహికల్ అబార్ట్ మిషన్ టీవీ డీ1 ప్రయోగం విజయవంతమైంది. అంతరిక్షానికి వ్యోమగాములను పంపి.. తిరిగి సురక్షితంగా భూమిపైకి తెచ్చే క్రూ మాడ్యూల్‌ను వాహకనౌక ద్వారా ప్రయోగించి విజయవంతంగా పరీక్షించింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి ఉదయం 10 గంటలకు సింగిల్ స్టేజ్ లిక్విడ్ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత రాకెట్ నుంచి విడిపోయిన క్రూ మాడ్యూల్ సురక్షితంగా పారాచూట్ల సాయంతో సముద్ర ఉపరితలంపై దిగింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల రెండుసార్లు వాయిదా పడిన ప్రయోగం చివరికి ఫలవంతమైంది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై సంతోషం

మిగతా 2లో..

# సోనియా గాంధీ బలిదేవత

- బతుకమ్మను అవమానిస్తే సహించం
- తెలంగాణను అన్ని విధాలుగా నమ్మకద్రోహం చేశారు
- మలిదశ నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు ఎందో బలిదానాలు చేశారు
- కాంగ్రెస్ రాష్ట్ర ఏర్పాటు పట్ల తీవ్ర జాప్యం
- పార్లమెంట్‌లో ఒక్కసారైనా రాహుల్ తెలంగాణ ప్రయోజనం గురించి మాట్లాడారా?
- జీవన్‌రెడ్డికి మైండ్ ఎప్పుడో పోయింది
- ఏం చేశారని ఓట్లు వేయాలి : ఎంఎల్‌సి కవిత



మెటుపల్లి అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : ప్రత్యేక రాష్ట్రం కోసం సీఎం కేసీఆర్ 2009లో దీక్ష చేస్తే ఇచ్చినటువంటి తెలంగాణను వెనక్కి తీసుకొని వందలాది బిడ్డల ప్రాణాలను తీసుకున్న ఇటలీ రాణి సోనియాగాంధీ బలిదేవత అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిప్పులు చెరిగారు. జీవన్ రెడ్డి కొంచెం సోయి తెచ్చుకొని మాట్లాడాలని కవిత సూచించారు. నన్ను క్వీన్ ఎలిజబెత్ రాణి అని పిలుచుడు కాదు.. నేను మీ ఇటలీ రాణిని కాదు. మీ ఇటలీ రాని లెక్క నేను వందలాది తెలంగాణ బిడ్డల ప్రాణాలను నేను బలి తీసుకోలేదు. మీరు దిగజారిపోయి హోదాను మరిచిపోయి తెలంగాణకు ప్రతీక అయినటువంటి బతుకమ్మను అవమానించినా కూడా నేను సంయమనంతో మాట్లాడుతున్నాను అని కవిత వ్యాఖ్యానించారు. జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డిని తప్పకుండా తిరస్కరిస్తారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ బబ్బర్ షేర్ కాదు? ఆయన పేపర్ టైగర్ అని కవిత మండిపడ్డారు. మెట్‌పల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడుతూ.. నెహ్రూ కాలం నుంచి వాళ్ల కుటుంబానికి తెలంగాణతో అనుబంధం ఉందని రాహుల్ గాంధీ చెబుతున్నారని, తెలంగాణతో రాహుల్ గాంధీ కుటుంబానికి నమ్మకద్రోహపు అనుబంధం ఉన్నదని మండిపడ్డారు. 1969లో ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన 369 మందిని తుపాకులతో కాల్చి చంపించిన చరిత్ర కాంగ్రెస్‌ది అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బిడ్డ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉన్న అంజయ్యను రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ అవమానించారని చెప్పారు. సీఎం కేసీఆర్ చావు నోట్లో తల పెడితే 2009లో తెలంగాణ ఏర్పాటును ప్రకటించి మళ్లీ వెనక్కి తీసుకుంటే వందలాదిమంది బిడ్డల చావులకు సోనియాగాంధీ కారణమయ్యారని అన్నారు. ప్రజా పోరాటాలతోనే 2014లో తెలంగాణ వచ్చిందని స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ గెలుపు కష్టమే

- కెసిఆర్‌పై కాంగ్రెస్ ఎంఎల్ఎ నర్సారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- సిఎం ఓడిపోతాడనే భయంతో గజ్వేల్ నాయకులతో ప్రత్యేక సమావేశం
- ఇంటిలిజెన్స్ నివేదిక ఆధారంగా సిఎంకు భయం పట్టుకుంది

2లో..



## బిఆర్ఎస్ గెలుపు పక్కా

- కాంగ్రెస్ నాయకులు వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం
- ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఆర్ రాజగోపాలన్

## ప్రజానాడి



## కొనసాగుతున్న పోలీసుల తనిఖీలు
### భారీస్థాయిలో చిక్కుతోన్న నగదు



హైదరాబాద్,అక్టోబర్21 : కేంద్రం ఎన్నికల సంఘం ఆదేశాలతో.. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడిక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి ప్రత్యేకంగా చేస్తున్న సోదాల్లో భారీస్థాయిలో నగదు చిక్కుతోంది. ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం, ఆభరణాల మొత్తం విలువ రూ.300 కోట్లకు

మిగతా 3లో..

## రాహుల్ గాంధీ పర్యటన కాంగ్రెస్‌లో ఉత్తేజం



- రాహుల్ గాంధీ వ్యక్తిత్వం.. నిరాడంబరత.. అంకిత భావం.. యువతకు స్ఫూర్తి..
- బీసీ రిజర్వేషన్లు 25 శాతం నుండి 40శాతానికి పెంచాలి..
- కాంగ్రెస్ పార్టీ కుల గణనకు కట్టుబడి ఉంది..
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ లో నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహం నింపిందని, కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ప్రజల కు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తామని జీవన రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రచారంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జగిత్యాల రోడ్ షో కు వివిధ గ్రామాల నుండి వేలాదిమంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేసిన వారందరికి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు. సాధారణ పౌరుడిగా దోసలు వేసి, ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్న రాహుల్ గాంధీ వ్యక్తిత్వం గొప్పదని, రాహుల్ గాంధీ

మిగతా 4లో..

## పోలీసుల తనిఖీల్లో భారీగా డబ్బు పట్టివేత
### రూ. 3.50 కోట్లు పట్టుకున్న పోలీసులు



హైదరాబాద్-ప్రజామంటలు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల అధికారులు, పోలీసులు ఎక్కడికక్కడ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం బంజారాహిల్స్‌లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఏఎమ్మార్ గ్రూప్ సంస్థల చైర్మన్ మహేశ్ రెడ్డి కారులో రూ. 3.50 కోట్లు పట్టుబడ్డాయి.ఆ నగదుకు సంబంధించి ఎటువంటి రశీదు లేకపోవడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. ఆయన పక్క రాష్ట్రాల నుంచి డబ్బులు తీసుకొచ్చి రాజకీయ పార్టీలకు అందజేస్తున్నట్లు తేలింది. దాంతో ఆయనకు సంబంధించిన ఏఎమ్మార్ గ్రూప్ సంస్థల్లో కూడా తనిఖీలు చేపట్టారు. మహేష్ రెడ్డి ఏ పార్టీ కోసం డబ్బులు తెస్తున్నారనే దానిపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు.

మిగతా 2లో..

## అసమర్థ కాంగ్రెస్ వల్లే కర్నాటకలోలో కరెంట్ కష్టాలు : కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్21 : కాంగ్రెస్ అసమర్థత వల్లే కర్ణాటకలో కరెంట్ కష్టాలు ఏర్పడ్డాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తగినంత విద్యుత్ సరఫరా చేయడంలో విఫలమైనందున, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రైతులకు కాంగ్రెస్ పార్టీ అసమర్థత గురించి తెలుసని, దశాబ్దాలుగా ఆ బాధలు ఎదుర్కొన్నారని, ఇప్పుడు కర్ణాటకలో రైతులు ఆ బాధలు అనుభవిస్తున్నారని కేటీఆర్ ట్వీట్ చేశారు. కర్నాటక ప్రభుత్వం రైతాంగానికి కరెంటు ఇవ్వడానికి నానా తంటాలు పడుతోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సరిపడా విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రైతులు మండిపడ్డారు. యాద్గిర్‌లో ఏడు గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారని తెలిపారు. విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో జిల్లాలో మిర్చి, పత్తి, ఎర్రజొన్న, వరి పంటలు చాలా వరకు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కండక్టర్ నిజాయితీ

### బస్సులోనే బంగారు ఆభరణాల బ్యాగును మరిచిపోయిన మహిళ

### తిరిగి ప్రయాణికురాలికి ఇచ్చిన కండక్టర్



జగిత్యాల,అక్టోబర్21 : ఓ మహిళా ప్రయాణికురాలు రూ. 8 లక్షల విలువైన బంగారు ఆభరణాల బ్యాగును బస్సులోనే మరిచిపోయిం ది. ఆ బ్యాగును గమనించిన ఆర్టీసీ మహిళా కండక్టర్.. ప్రయాణికురాలికి తిరిగి అప్పగించింది. వివరాల్లోకి వెళ్తే.. నిన్న రాత్రి పెద్దపల్లి నుంచి జగిత్యాల వెళ్లే ఆర్టీసీ బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలు ప్రయాణించింది. జగిత్యాల రాగానే ఆమె తన బ్యాగ్‌ను బస్సులోనే మరిచి, దిగిపోయింది. బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్‌ను మహిళా కండక్టర్ గమనించింది. ఆ బ్యాగులో ఉన్న ఫోన్ నంబర్ ఆధారంగా ప్రయాణికురాలికి సమాచారం చేరవేసింది. జగిత్యాల డిపో మేనేజర్ సమక్షంలో బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్‌ను బాధిత ప్రయాణికురాలికి అప్పగించారు. కండక్టర్ వాణి నిజాయితీని డిపో మేనేజర్ అభినందించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, ప్రయాణికుల పట్ల ఇది తమ నిబద్ధత అని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రయాణికురాలు భవానీ మాట్లాడుతూ.. తన నగలు దొరకక పోయి ఉంటే దసరా పండుగ కన్నీళ్ళతో గడిచేదని పేర్కొన్నారు. నిజాయితీగా తన బంగారు ఆభరణాలను అందించిన కండక్టర్ వాణికి, డ్రైవర్ తిరుపతికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో సీనియర్లకు అవమానం

### బిసిలను అణగదొక్కే యత్నాలు

### మంత్రుల సమక్షంలో బిఆర్ఎస్‌లో చెరుకు చేరిక

హైదరాబాద్,అక్టోబర్21 : కాంగ్రెస్, బిజెపిల తీరుతో విసిగిన అనేకమంది బిఆర్ఎస్‌లో చేరుతున్నారని మంత్రులు హరీష్ రావు, కెటిఆర్‌లు అన్నారు. వివిధ పార్టీల్లో ఇమడలేక, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. ఇందుకు పొన్నాల లక్ష్మయ్య, చెరుకు సుధాకర్‌ల ఆగమనమే నిదర్శనమని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకులు, పీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు కలిసి చెరుకు సుధాకర్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, చిరుమర్తి లింగయ్య, గాయకుడు ఏపూరి సోమన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.బీసీ నేతల విషయంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతల తీరును నిరసిస్తూ డాక్టర్ చెరుకు సుధాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఏ పదవీ లేకపోయినా భరించవచ్చు గానీ ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం అని భావించి రాజీనామా చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో ఆర్థిక పరిపుష్టి కలిగిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని, మధుయాష్కీ వంటి బీసీల నేతల స్థాయిని తగ్గిస్తూ అవమానకరంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చెప్తున్న సామాజిక న్యాయం కేవలం రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ మాటల్లో తప్ప ఆచరణలో లేదని విమర్శించారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు సీట్లు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ చివరకు మోసం చేసిందని దుయ్యబట్టారు. బీసీలకు కేటాయించిన 12 సీట్లలో ఐదు చోట్ల ఎప్పుడూ కాంగ్రెస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. వీటిని పట్టుకుని బీసీలకు 12 సీట్లు ఇచ్చామంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెక్కిరింపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పొన్నాల లక్ష్మయ్య రాజీనామా సమయంలో రేవంత్‌రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## సీఎం పదవిపై నాకు ఎటువంటి పిచ్చి ఆలోచనలులేవు

(మొదటిపేజీ తరువాయి)



పదేళ్ల హయంలో ఏపీపీఎస్సీ ద్వారా జరిగిన ఉద్యోగ నియామకాలు కేవలం 24 వేలు మాత్రమేనని కేటీఆర్ అన్నారు. అందులో తెలంగాణ వాటా పది వేలని వివరించారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో 1.34 లక్షల ఉద్యోగ నియామకాలు పూర్తి చేశామని.. మిగిలిన 90 వేల నియామకాలు వివిధ దశల్లో ఉన్నాయని పేర్కొన్నారు. వాళ్లు ఏడాదికి వెయ్యి ఉద్యోగాలు ఇస్తే.. మేము 13 వేలు ఇచ్చామని వెల్లడించారు. 30 వైద్య కళాశాలలు పెట్టిన బీఆర్ఎస్ ఎక్కడ.. మూడు కళాశాలలు పెట్టిన కాంగ్రెస్ ఎక్కడని ప్రశ్నించారు. టీఎస్‌పీఎస్‌సీలో ఉన్న చిన్న చిన్న లోపాలు సరిచేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్, తాగునీరు, వైద్యం, సాగునీరు ఇలా అన్ని రంగాల్లో కాంగ్రెస్ ఏం చేసిందో.. తమ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీఆర్ఎస్‌కు ఏ మాత్రం పోటీ కాదని.. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు ఏ మాత్రం సరితూగరని విమర్శించారు. కర్ణాటకలో ఐదు గంటల కరెంట్ కోత వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్‌లో ఒకే పంట పరిమితి మేరకు కొనుగోళ్లు చేస్తారని.. వాళ్లు తమకు సుద్దులు చెబుతారా? అని విమర్శించారు. ఖమ్మంలో కాంగ్రెస్ కు నేతలు నిండుగా ఉన్నా.. ఒక్క సీటు మాత్రమే వచ్చిందని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించి 60 రోజులు అవుతుందని.. బీ ఫారాల పంపిణీ కూడా పూర్తవుతుందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ముందున్నామని.. ఫలితాల్లో కూడా ముందు ఉంటామని తెలిపారు. గతంలో వచ్చిన 88 కంటే ఎక్కువ స్థానాలే గెలుస్తామని.. కాంగ్రెస్‌కు 40 నియోజకవర్గాల్లో అభ్యరులే లేరని ఎద్దేవా చేశారు. కులగణన కోసం బీఆర్ఎస్ భారాస ప్లీనరీలో, శాసనసభలో తీర్మానం చేశామని వెల్లడించారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ ఆలస్యంగా మేల్కొన్నారని విమర్శించారు. మణికొండ, మక్తల్‌లో కాంగ్రెస్, బీజేపీ కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణ విషయంలో నరేంద్ర మోదీ, రేవంత్ వ్యాఖ్యలు దారుణమని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు దిల్లీకి బానిసలని వ్యాఖ్యానించారు. ముదిరాజ్‌లకు మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవి ఇచ్చి గౌరవించామని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు.. రెండో వాదన లేదని అన్నారు. సీఎం పదవిపై తనకు ఎటువంటి పిచ్చి ఆలోచనలు లేవని స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్‌లో చేరనున్న చెరుకు సుధాకర్

- కాంగ్రెస్ సీనియర్ నాయకుల తీరు పట్ల అసహనం
- సొంత నియోజకవర్గంలో అభ్యర్థుల ఎంపికపై కూడా విముఖత



నల్లగొండ,అక్టోబర్21 : పీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ సొంతగూటికి చేరనున్నారు. కాంగ్రెస్‌లో బీసీలకు స్థానం లేదంటూ ఆ పార్టీకి రాజీనామా చేసిన ఆయన నేడు బీఆర్ఎస్‌లో చేరనున్నారు. శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకు తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్నారు. రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల భూస్వామ్య ఆధిపత్య ధోరణి తీవ్రంగా బాధిస్తున్నాయంటూ విమర్శించారు. ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం అని పేర్కొంటూ ఘాటుగా స్పందించారు. బీసీ నేతల విషయంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ నేతల తీరును నిరసిస్తూ డాక్టర్ చెరుకు సుధాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఏ పదవీ లేకపోయినా భరించవచ్చు గానీ ఆత్మగౌరవం లేని రాజకీయ ప్రయాణం నిష్ప్రయోజనం అని భావించి రాజీనామా చేస్తున్నట్టు శుక్రవారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో ఆర్థిక పరిపుష్టి కలిగిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి వారికే ప్రాధాన్యం ఇస్తున్నారని, మధుయాష్కీ వంటి బీసీల నేతల స్థాయిని తగ్గిస్తూ అవమానకరంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చెప్తున్న సామాజిక న్యాయం కేవలం రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ మాటల్లో తప్ప ఆచరణలో లేదని విమర్శించారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు సీట్లు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ చివరకు మోసం చేసిందని దుయ్యబట్టారు. బీసీలకు కేటాయించిన 12 సీట్లలో ఐదు చోట్ల ఎప్పుడూ కాంగ్రెస్‌కు డిపాజిట్ రాలేదని చెప్పారు. వీటిని పట్టుకుని బీసీలకు 12 సీట్లు ఇచ్చామంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెక్కిరింపు మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పొన్నాల లక్ష్మయ్య రాజీనామా సమయంలో రేవంత్‌రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గెలుపు గుర్రాల పేరుతో నందికంటి శ్రీధర్ వంటి వాళ్లను బలిపశువులను చేశారని, బీసీలకు ఇంతకంటే అవమానం ఏముంటుందని ప్రశ్నించారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇష్టారీతిలో వ్యవహరిస్తూ తన సొంత నియోజకవర్గమైన నకిరేకల్‌లో కనీస సమాచారం కూడా ఇవ్వకుండా వేముల వీరేశాన్ని అభ్యర్థిగా ప్రకటించారని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క సాక్షిగా నకిరేకల్ గడ్డపై తనను మాట్లాడనీయకుండా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మనుషులు అడ్డుకున్న విషయం అక్కడి ప్రజలు మర్చిపోలేదని చెప్పారు. ప్రజా తెలంగాణ లక్ష్యమని చెప్తున్న కాంగ్రెస్ పెద్దలు కరుడుగట్టిన భూస్వామ్య స్వభావంతో వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

# బిఆర్ఎస్ గెలుపు పక్కా

- కాంగ్రెస్ నాయకులు వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం
- ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఆర్ రాజగోపాలన్



హైదరాబాద్,అక్టోబర్21 : తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ మరోసారి బంపర్ మెజార్టీతో హ్యాట్రిక్ సాధించబోతున్నారని ఢిల్లీకి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఆర్ రాజగోపాలన్ అభిప్రాయపడ్డారు. ప్రముఖ టీవీ చానెల్ టొమ్స్‌నౌలో గురువారం రాత్రి సీనియర్ జర్నలిస్ట్ పద్మజ తెలంగాణ ఎన్నికలపై చర్చా గోష్ఠి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలన్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తిరిగి ఎందుకు విజయం సాధిస్తుందో విశ్లేషించారు. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ వారసత్వ రాజకీయాలపై మాట్లాడం హాస్యాస్పదంగా ఉన్నదని విమర్శించారు. తెలంగాణకు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో సీఎంలుగా ఉన్నవారు వారసులు కాదా అని ప్రశ్నించారు. తమిళనాడులోని అధికార డీఎంకే పార్టీ కాంగ్రెస్ నేతృ త్వంలోని ఇండియా కూటమిలో భాగస్వామి కాదా? అని అడిగారు. తమిళనాడులో స్టాలిన్, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ వారసత్వ రాజకీయాల నుంచి వచ్చిన వారు కాదా? రాహుల్‌గాంధీకి ఆ విషయం గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. దక్షిణాదిలో అధికారంలోకి రావాలన్న బీజేపీ కలలు ఫలించబోవని స్పష్టం చేశారు. తెలంగాణలో అధికారంలో రావడం మాట అటుంచి ఆ పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను తగ్గించుకోవటంపై శ్రద్ధ పెడితే బాగుంటుందని చురక అంటించారు. బండి సంజయ్‌ను బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా తొలిగించి ఉండాల్సింది కాదని అభిప్రా యప డ్డారు. ఎన్నికల వేళ ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్‌గా ఎందుకు నియ మించాల్సి వచ్చిందో బీజేపీ సమాధానం చెప్పాలని అన్నారు. ఈసారి ఎన్నికలలో తెలంగాణలోబీఆర్ఎస్‌విజయంతథ్యమని, మూడోసారి ముఖ్య మంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని రాజగోపాలన్ స్పష్టం చేశారు.

## భారీగా బిఆర్ఎస్‌లోకి చేరిక

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే చాలా మంది సీనియర్లు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా సూర్యాపేట రూరల్ మండలం రామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాలవరపు వేణు పార్టీకి రాజీనామా చేశారు. పాలవరపు వేణుతో పాటు 215 మంది కార్యకర్తలు గులాబీ గూటికి చేరారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి వారందరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దౌత్య సిబ్బంది వివాదంపై కెనడాకు అమెరికా, యూకే వత్తాసు

### భారత్ నిర్ణయం ఆందోళకరమంటూ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,అక్టోబర్21 : ఢిల్లీలోని దౌత్యవేత్తల సంఖ్యను తగ్గించుకోవాలని కెనడాను భారత్ చేసిన డిమాండ్‌పై ఆందోళన వ్యక్తం చేశాయి అమెరికా, బ్రిటన్. వియన్నా ఒప్పందానికి ఈ నిర్ణయం అనుగుణంగా లేదని పేర్కొన్నాయి. వియన్నా ఒప్పందం మేరకు దౌత్య సంబంధాల బాధ్యతలను భారత్ నిర్వర్తించాలని అమెరికా పేర్కొంది. దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాలని ఢిల్లీ డిమాండ్ చేయడం , కెనడా వారిని వెనక్కి తీసుకోవడం వంటి పరిణామాలు ఆందోళనకరమని వ్యాఖ్యానించింది. ఖలిస్థాన్ సానుభూతిపరుడు నిజ్జర్ హత్య కేసులో కెనడా దర్యాప్తునకు సహకరించాలని ఇప్పటికే భారత్‌ను అభ్యర్థించినట్లు అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు. మరోవైపు, బ్రిటన్ సైతం ఈ విషయంపై కెనడాకు మద్దతుగా మాట్లాడింది. భారత్ నిర్ణయాన్ని తాము అంగీకరించలేమని వ్యాఖ్యానించింది. కెనడా దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించుకునేలా భారత్ తీసుకున్న నిర్ణయం సరికాదని పేర్కొంది. ఏకపక్షంగా దౌత్యవేత్తలకు రక్షణను ఎత్తివేయడం వియన్నా ఒప్పంద సూత్రాలకు అనుగుణంగా లేదని యూకే విదేశాంగ కార్యాలయం అధికార ప్రతినిధి వెల్లడించారు. ఖలిస్థానీ వేర్పాటువాది నిజ్జర్ హత్య విషయం పై భారత్, కెనడా మధ్య దౌత్యపరమైన వివాదం నడుస్తోంది. ఈ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించారు. కెనడాలోని భారత దౌత్యవేత్తను బహిష్కరించారు. అయితే, కెనడా ఆరోపణలను భారత్ పూర్తిగా ఖండించింది. ఆరోపణలకు ఆధారాలు ఉంటే సమర్పించాలని స్పష్టం చేసింది. భారత దౌత్యవేత్తను వెనక్కి పంపడానికి ప్రతిగా.. కెనడాకు చెందిన సీనియర్ దౌత్యవేత్తను దేశం విడిచి వెళ్లాలని దిల్లీ ఆదేశించింది. ఇటీవల, కెనడాకు భారత్ మరో అల్టిమేటం జారీ చేసింది. దేశంలో పరిమితికి మించి ఉన్న దౌత్య సిబ్బందిని తగ్గించుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో మొత్తం 41 మంది దౌత్య సిబ్బందిని వెనక్కి పిలిపించుకున్నట్లు కెనడా ప్రకటించుకుంది. నిజ్జర్ వ్యవహారంపై తొలుత తటస్థంగా మాట్లాడుతూ వచ్చిన అమెరికా.. ఆ తర్వాతి నుంచి కెనడాకు మద్దతు పలుకుతూ వస్తోంది. దౌత్యవేత్తల తగ్గింపు వ్యవహారం పైనా కెనడాకు మద్దతుగా మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది.

# సమాజ సేవే పోలీసుల ఊపిరి



- పోలీసుల నిరంతర త్యాగాలతో ప్రశాంతత జీవనం
- అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేం : డిజిపి అంజనీకుమార్

హైదరాబాద్,అక్టోబర్21 : సమాజ శ్రేయస్సే ఊపిరిగా ప్రజల కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులకు డీజీపీ అంజనీ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి డీజీపీ అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ.. పోలీసు సేవల్లో తెలంగాణ ముందువరుసలో ఉందన్నారు. భరోసా కేంద్రాలు దేశానికే ఆదర్శంగా మారాయని చెప్పారు. అత్యధిక సీసీ కెమెరాలు ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో క్రైం రేట్ తగ్గుతూ వస్తున్నదని వెల్లడించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ సనీడీప్ శాండిల్య, అడిషనల్ డీజీలు సౌమ్య మిశ్రా, శివధర్ రెడ్డి, సంజయ్ కుమార్ జైన్, అనీల్ కుమార్, మహేష్ భగవత్ లతోపాటు పలువురు పోలీసు వున్నతాధికారులు, రిటైర్డ్ డీజీపీలు, రిటైర్డ్ ఉన్నతాధికారులు, అమర పోలీసు కుటుంబాలు పెద్ద ఎత్తున హజరయ్యారు. పోలీస్ అమర వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం 'అమరులువారు' అనే పుస్తకాన్ని డీజీపీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోలీస్ పరేడ్ ప్రత్యేకతగా నిలిచింది. దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరం అమరులైన 189 మంది పోలీస్ అదికారుల పేర్లను ఈ సందర్భంగా చదివి వారి సేవలను స్మరించుకున్నారు.

# గజ్వేల్‌లో సిఎం కెసిఆర్ గెలుపు కష్టమే

- కెసిఆర్‌పై కాంగ్రెస్ ఎంఎల్ఎ నర్సారెడ్డి ఆసక్తికర వ్యాక్యలు
- సిఎం ఓడిపోతాడనే భయంతో గజ్వేల్ నాయకులతో ప్రత్యేక సమావేశం
- ఇంటిలిజెన్స్ నివేదిక ఆధారంగా సిఎంకు భయం పట్టుకుంది



సిద్దిపేట,అక్టోబర్21 : ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో కాకుండా వేరే నియోజకవర్గంలో గజ్వేల్ కార్యకర్తలతో మీటింగ్ పెట్టి నాపై దయ చూడాలని, ఇకపై నెలకు ఒక సారి మీతో ఉంటా అని చెప్పే దుస్థితికి వచ్చింది" అంటూ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాలలో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి కాని ఎప్పుడు వాళ్ళ కార్యకర్తలను బ్రతిమిలాడలేదన్నారు. 10 సంవత్సరాలలో గజ్వేల్ నియోజకవర్గం మండలాలకు ఇంతవరకు వెళ్ళలేదన్నారు. రైతు ఆత్మహత్యలు చేసుకుంటే, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాక ఎంతో మంది చనిపోయారని.. ఇంత వరకు వారిని పట్టించుకోలేదన్నారు. సిద్దిపేట నుంచి గజ్వేల్‌కు బ్రతికి వచ్చిన తమరు గజ్వేల్‌పై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ఇంతవరకు గజ్వేల్‌కు ఏమీ చేయలేదని.. ఇకపై చేస్తా అని అంటున్నారు, అంటే ముఖ్యమంత్రికి 8 సంవత్సరాలు సరిపోదా అని ఆయన ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లో గజ్వేల్‌లో ఒడిపోతాననే భయంతోనే కార్యకర్తలతో మీటింగ్ పెట్టి బతిమిలాడుతున్నారన్నారు. "నేను గజ్వేల్ లోకల్ వాడిని మీతోనే ఉంటా" అని చెప్పుకొచ్చారు.5 సంవత్సరాలలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినవి కూడా కేసీఆర్ 10 సంవత్సరాలలో ఇవ్వలేదని మండిపడ్డారు. దత్తత తీసుకున్న గ్రామాలలో కూడా పెంకుటిల్లు కూల్చి ఇప్పటి వరకు వారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వలేదన్నారు. వర్గల్‌లో ప్రభుత్వ భూమిని తీసుకొని వారికి సరైన నష్టపరిహారం కూడా ఇవ్వకుండా, వాళ్ళకి ఇస్తానన్న ప్లాట్‌కు కూడా ఇవ్వకుండా ఆ భూములను కోట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మల్లన్నసాగర్‌లో భూములు కోల్పోయిన వారికి ఇప్పటికి ప్యాకేజీలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వకుండా వాళ్ళను అడ్డా మీద కూలీలను చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే భూ నిర్వాసితులకు సరైన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం, గజ్వేల్ ప్రజల ఆశీర్వాదంతో గజ్వేల్‌లో గెలిచాక కేసీఆర్ చేయని అభివృద్ధిని తాను చేసి చూపిస్తానని నర్సారెడ్డి స్పష్టం చేశారు.

## గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేసిన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్.. ఇక భవిష్యత్తు ప్రయోగాలపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టులో తొలి అడుగు పెడింది. ఈ రోజు ఉదయం పది గంటలకు శ్రీహరికోటలోని షార్ నుంచి నింగిలోకి దూసుకెళ్లిన సింగిల్ స్టేజ్ లిక్విడ్ రాకెట్ క్రూ మాడ్యూల్ పారాచూట్‌ల సాయంతో సురక్షితంగా సముద్రంలో ల్యాండ్ అయ్యింది. టీవీ డీ1 పరీక్ష ద్వారా వ్యోమగాముల భద్రతకు సంబంధించిన వ్యవస్థ సమర్థతను ఇస్రో నిరంతరం విశ్లేషించనుంది. రాకెట్ నింగిలోకి బయల్దేరాక ఇస్రో శాస్త్రవేత్తలు అబార్ట్ సంకేతం పంపారు. దీంతో రాకెట్ పైభాగంలో క్రూ ఎస్కేప్ వ్యవస్థకు సంబంధించిన ఘన ఇంధన మోటార్లు ప్రజ్వరిల్లాయి. దాదాపు 12 కిలోమీటర్ల ఎత్తులో.. క్రూ ఎస్కేప్ వ్యవస్థను రాకెట్ నుంచి వేరు చేశాయి. 17 కిలోమీటర్ల ఎత్తులో క్రూ ఎస్కేప్ మాడ్యూల్, క్రూ మాడ్యూల్ పరస్పరం విడిపోయాయి. ఆ తర్వాత డ్రోగ్ పారాచూట్లు విచ్చుకున్నాయి. సెకనుకు 8.5 మీటర్ల వేగంతో క్రూ మాడ్యూల్ సురక్షితంగా బంగాళాఖాతంలోదిగింది. గగన్‌యాన్‌లో వ్యోమగాముల భద్రతకు సంబంధించి కీలకమైన ఈ సన్నాహక ప్రయోగం విజయవంతం కావడంపై ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ హర్షం వ్యక్తం చేశారు. టీవీ డీ1 ప్రయోగం విజయవంతమైందని ప్రకటిస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రయోగం ఉద్దేశం గగన్‌యాన్‌లో వ్యోమగాములు తప్పించుకునే వ్యవస్థను పరీక్షించడం. క్రూ ఎస్కేప్ మాడ్యూల్, క్రూ మాడ్యూల్ వాహక నౌక నుంచి విజయవంతంగా విడిపోయాయి. దానికి సమాంతరంగా క్రూ మాడ్యూల్‌ను సురక్షితంగా కిందకి దించేలా పారాచూట్లు విచ్చుకున్నాయి. తర్వాత నిర్దేశించిన వేగంతో క్రూ మాడ్యూల్ బంగాళాఖాతంలో దిగింది.

## అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్నా

### దివంగత గద్దర్ తనయ వెన్నెల వెల్లడి

హైదరాబాద్-ప్రజామంటలు
హైదరాబాద్ ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిపై ఈడీ కేసు కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తున్నట్లు గద్దర్ కుమార్తె వెన్నెల తెలిపారు. టిక్కెట్ ఇస్తే పోటీ చేస్తా..లేకున్నా ప్రచారం చేస్తానని అన్నారు. సోమాజి గూడ ప్రెస్ క్లబ్‌లో తన తల్లితో కలిసి వెన్నెల మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తున్నాను. కానీ టికెట్ ఇవ్వకపోయినా కాంగ్రెస్ కోసం పనిచేస్తా. ఎన్నికల్లో పోటీ చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కొన్ని రోజులుగా నా పేరు మీడియాలో వస్తోంది. రాజకీయాల్లోకి రమ్మని చాలా మంది నాపై ఒత్తిడి చేస్తున్నారు. నాకు కాంగ్రెస్ అవకాశం ఇస్తే పోటీ చేస్తాను. మాలో ప్రజల కోసం కొట్లాడాలన్న ÷టింగ్ స్పిరిట్ ఉంది. కంటోన్మెంట్ సీటు ఇస్తే అక్కడి కాంగ్రెస్ నాయకులను కలుపుకొని పని చేస్తా. మా నాన్న చివర్లో కాంగ్రెస్‌కి సపోర్ట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని గద్దర్ అన్నారు. ఓడిపోయినా సరే ఎన్నికల్లో పోటీ చేస్తానని గద్దర్ ప్రకటించారు. నాన్న ఆశయాన్ని నెరవేర్చడానికే రాజకీయాల్లోకి రావాలని అనుకుంటున్నా. గద్దర్ జీవితాంతం సమసమాజం కోసం తపన పడ్డారు. భారత రాజ్యాంగాన్ని అమలు పరచాలని గద్దర్ కోరుకునేవారు. రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తామని కాంగ్రెస్ అంటోంది కాబట్టే కాంగ్రెస్‌కి మా మద్దతని వెన్నెల ప్రకటించారు. నా బిడ్డకి టికెట్ ఇస్తామని కాంగ్రెస్ ఆలోచిస్తున్నట్లు మీడియాలో వస్తోంది. నా బిడ్డకి టికెట్ ఇస్తే ఆమె తరపున ప్రచారం చేస్తా. నా బిడ్డకి కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కోరుతున్నా.' అని గద్దర్ భార్య విమల విజ్ఞప్తి చేశారు.

## ముదిరాజ్‌ల గురించి ఆలోచించిందే సీఎం

### మంత్రి సత్యవతి రాథోడ్ వెల్లడి



హైదరాబాద్,అక్టోబర్21( : ముదిరాజ్‌ల గురించి ఆలోచిం చిందే ముఖ్యమంత్రి కేసీఆరేనని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో జడ్పీటీసీ జోరుక సదయ్య ముదిరాజ్ అధ్యక్షతన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కార్యక్రమానికి మంత్రి సత్యవతి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బసవరాజు సారయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేపల ఎగుమతిలో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందన్నారు. ముదిరాజుల గురించి ఆలోచించింది సీఎం కేసీఆర్ ఒక్కరేనన్నారు. బండ ప్రకాశ్‌కు సీఎం సముచిత స్థానం కల్పించారన్నారు. బండ ప్రకాశ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనను పిలిచిమరి రాజ్యసభకు పంపారన్నారు. 34 మంది ఎమ్మెల్యేలు తనకు ఓటు వేసి రాజ్యసభకు పంపగా.. 34మందిలో తనకు ఓటు వేసిన 34వ వ్యక్తి సీఎం కేసీఆర్ అని తెలిపారు.

## మంజీరా నదిలోకి దూసుకెళ్లిన ట్రాక్టర్.. ముగ్గురు మృతి




హైదరాబాద్,అక్టోబర్21 : సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట మండలం కొల్కూర్ గ్రామ సమీపంలో ఘోరం జరిగింది. ఓ ట్రాక్టర్ అదుపుతప్పి మంజీరా నదిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. ట్రాక్టర్ నదిలోకి దూసుకెళ్లడాన్ని స్థానికులు గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. మంజీరా నది వద్దకు చేరుకున్న పోలీసులు, స్థానికుల సహాయంతో మృతదేహాలను బయటకు వెలికితీశారు. మృతులను గోపాల్(30), రమణ(45), మల్లేశ్(30)గా పోలీసులు గుర్తించారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## సీఎం సభను విజయవంతం చేయాలి

### మంత్రి నిరంజన్‌రెడ్డి పిలుపు



హైదరాబాద్,అక్టోబర్21 : ఈ నెల 26న వనపర్తిలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సభ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఇంటింటికీ ప్రచారం చేస్తూ ప్రజలను బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించడంతో పాటు సీఎం కేసీఆర్ సభకు రావాలని ఆహ్వానించారు. సభ విజయవంతంలో ప్రతి ఒక్కరూ క్రియాశీల పాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు, పార్టీ నేతలకు దుర్గాష్టమి, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



హైదరాబాద్,అక్టోబర్21 : అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆయా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే చాలా మంది సీనియర్లు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా సూర్యాపేట రూరల్ మండలం రామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పాలవరపు వేణు పార్టీకి రాజీనామా చేశారు. పాలవరపు వేణుతో పాటు 215 మంది కార్యకర్తలు గులాబీ గూటికి చేరారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి వారందరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్తగా నలుగురు న్యాయమూర్తుల ప్రమాణం

### హాజరైన చీఫ్ జస్టిస్ ఠాకూర్, సిఎం జగన్

అమరావతి,అక్టోబర్21 : ఏపీ హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా హరినాథ్ నూనెపల్లి, సుమతి జగడం, మండవ కిరణ్మయి, న్యాపతి విజయ్ శనివారి ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీబ్ వీరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, సీఎం జగన్, హోంమంత్రి తానేటి వనిత, మంత్రి అంబటి రాంబాబు తదితరులు హాజరయ్యారు. న్యాయవాదుల కోటా నుంచి ఈ నలుగురిని న్యాయమూర్తులుగా నియమించాలని ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమోద ముద్ర వేశారు. కేంద్ర న్యాయ శాఖ వీరి నియామకానికి ఈ నెల 18న ఉత్తర్వులిచ్చింది. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులకు ప్రస్తుతం 27 మంది విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఇద్దరు ఇతర రాష్ట్రాలకు బదిలీ కాగా, కర్ణాటక నుంచి జస్టిస్ నరేందర్ బదిలీపై ఏపీ హైకోర్టుకు వస్తున్నారు. కొత్తగా నియమితులైన వారితో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కు చేరింది.

# సోనియా గాంధీ బలిదేవత

(మొదటిపేజీ తరువాయి)

ఆ తర్వాత కూడా తెలంగాణ కోసం పార్లమెంటులో సహకారంగా ఒక్క మాట కూడా రాహుల్ గాంధీ మాట్లాడలేదని కవిత పేర్కొన్నారు. ఆయన రాహుల్ గాంధీ కాదు? ఎలక్షన్ గాంధీ. ఎన్నికలు రాగానే అనుబంధము, కుటుంబము, మన్నుమశానం అని చెబుతున్నారు. తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రలో కలిపినప్పుడు, హైకోర్టు కావాలని మేము పార్లమెంట్‌లో పోరాటం చేసిననాడు, విభజన హామీల్లో ఒక్క హామీని కూడా బీజేపీ ప్రభుత్వం నెరవేర్చకపోతే, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించకపోతే, రాహుల్ గాంధీ ఎక్కడున్నారు? ఎందుకు మాట్లాడలేదు ? మాట్లాడే మనసు ఎందుకు రాలేదు ? అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. పార్లమెంటులో సోనియాగాంధీ ఆంధ్రకు రావలసిన హక్కుల గురించి మాట్లాడారు కానీ తెలంగాణ హక్కుల పై మాత్రం మాట్లాడలేదని కవిత ఎండగట్టారు. పార్లమెంటులో తెలంగాణను నరేంద్ర మోదీ అవమానం చేసినప్పుడు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ సభలోనే ఉన్నా కూడా అభ్యంతరం చెప్పలేదని గుర్తు చేశారు. ఇటువంటి రాహుల్ గాంధీ మనకు కావాలా లేదా కేసీఆర్ కావాలా అన్నది ప్రజలు ఆలోచించాలని ప్రశ్నించారు. తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఆనాడు దీక్ష చేశారు. ఆంధ్ర సొమ్ములతో ఉద్యమ సమయంలో జరిగిన ఎన్నికల్లో మద్యం, డబ్బులను అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విచ్చలవిడిగా పంపిణీ చేయించారు. ఇదే కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తే కేసీఆర్‌ను ప్రజలు కడుపులో పెట్టుకొని కాపాడుకున్న విషయం వాస్తవం కాదా? 2009లో 11 రోజులు చావు నోట్లో తలపెట్టి సీఎం కేసీఆర్ సాధించుకొచ్చిన తెలంగాణని వెనక్కి తీసుకున్నటువంటి బలిదేవత ఇటలీ రాణి సోనియాగాంధీ అని ధ్వజమెత్తారు. బతుకమ్మ మీద గౌరమ్మ



బదులు ఇంకేదో పెట్టుకుని పండగ చేసుకుంటామని కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఆయన వయస్సు ఏంది? ఆయన మాట్లాడుతున్న మాటలు ఏంది? ఆయన స్థాయి, గౌరవం ఏంది? ఒక్క ఎన్నిక గెలవడానికి ఇంత దిగజారి మాట్లాడుతారా? ఇంత అవమానం చేస్తారా? ఉద్యమ సమయంలో నిర్బంధం ఉన్న కాలంలో ఆడబిడ్డలు సగర్వంగా ఆత్మ గౌరవానికి ప్రతీక అని నెత్తిమీద పెట్టుకుని మోసినటువంటి బతుకమ్మను అవమానించిన జీవన్ రెడ్డిని పక్కన పెట్టుకొని రాహుల్ గాంధీ జగిత్యాలలో ముచ్చట్లు చెప్పారు అని నిప్పులు చెరిగారు. దొరలు, ప్రజలు అంటూ రాహుల్ గాంధీ ఏమో మాట్లాడారని, అయితే మంథనిలో దొర అయిన శ్రీధర్ బాబును పక్కన పెట్టుకొని రాహుల్ గాంధీ అలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని కవిత విమర్శించారు. డీసీసీ అధ్యక్షుడు దళిత బిడ్డ కవ్వంపల్లి సత్యనారాయణకు మాట్లాడే అవకాశం ఉండదు. కానీ శ్రీధర్ బాబు మాత్రం మాట్లాడుతారని, రాహుల్ ప్రసంగాన్ని తర్జుమా చేయడానికి దళిత బిడ్డ అడ్డలూరి లక్ష్మణ్‌ను కాకుండా జీవన్ రెడ్డికి ఎలా అవకాశం ఇచ్చారు? అని ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో రాహుల్ గాంధీ దొరల తెలంగాణ.. ప్రజల తెలంగాణ అని మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని స్పష్టం చేశారు. స్క్రిప్టు రైటర్ ని మార్చుకోవాలని రాహుల్ గాంధీకి కవిత సూచించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిందని కాంగ్రెస్ నాయకుడు జీవన్ రెడ్డి అంటున్నారని, ఈ వ్యాఖ్యలు చూస్తే జీవన్ రెడ్డికి సీనియారిటీ ఉంది కానీ సిన్సియారిటీ లేదన్నది అర్థమవుతోందని కవిత విమర్శించారు. 1937లో భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నిజాం ప్రభువులు షుగర్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారని, అందులో కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏమీ లేదని స్పష్టం చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ నష్టాల ఊబిలో మునిగిపోవడానికి కాంగ్రెస్ పార్టీయే కారణమని ధ్వజమెత్తారు. 2002లో ఆ ఫ్యాక్టరీనీ తెలుగుదేశం పార్టీ అమ్మేసిందని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ చోద్యం చూసిందని అన్నారు. ఆ ఫ్యాక్టరీని కొన్న వ్యక్తి బీజేపీ మాజీ ఎంపీ అని, ఫ్యాక్టరీ ఆస్తులను తాకట్టు పెట్టి ఆ బీజేపీ నాయకుడు 150 కోట్ల రూపాయల మేర అప్పులు తీసుకున్నారని తెలిపారు. రైతులకు, కార్మికులకు ఆ ప్రైవేట్ యాజమాన్యం బకాయిలు ఎగ్గొట్టిపోతే బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 66 కోట్లు చెల్లించిందని, ఫ్యాక్టరీని పునరుద్ధరించడానికి 2015 లోనే రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందని, దాంతో చెప్పా పెట్టకుండా ఆ బీజేపీ నాయకుడు లాకౌట్ ప్రకటించారని వివరించారు. ప్రస్తుతం ఈ అంశం కోర్టుల పరిధిలో ఉంది కాబట్టి ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడేది సీఎం కేసీఆర్ మాత్రమేనని, మిగతా వాళ్ళు కల్లిబొల్లి మాటలు చెబుతారని మండిపడ్డారు. న్యాయ సమస్యలు పుట్టించింది ఆ బీజేపీ నాయకుడే అని కవిత మండిపడ్డారు.

# ప్రవళిక కేసులో శివరామ్‌కు బెయిల్

- బెయిల్ ఇచ్చిన నాంపల్లి కోర్టు
- అన్యాయంగా ఇరికించారన్న మాజీమంత్రి రవీంద్ర నాయక్

హైదరాబాద్,అక్టోబర్21 : టీఎస్ పీఎస్సీ గ్రూప్స్ అభ్యర్థిని ప్రవళిక ఆత్మహత్య కేసులో నిందితుడు శివరాం రాథోడ్‌కు బెయిల్ వచ్చింది. పోలీసులు శనివారం నాడు నిందితుడు శివరాం రాథోడ్ నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టారు. గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నిందితుడిని పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన కోర్టు శివరాం రాథోడ్ రిమాండ్ కు అనుమతించింది. కానీ ప్రవళిక ఆత్మహత్య కేసులో సరైన సాక్షాధాలు లేనందున నాంపల్లి కోర్టు నిందితుడు బెయిల్ ఇచ్చింది. రూ. 5000 వ్యక్తి గత పూచికత్తుతో శివరాంను విడిచి పెట్టాలని పోలీసులను నాంపల్లి కోర్టు ఆదేశించింది. తెలంగాణ వ్యాప్తంగా సంచలనంగా మారిన గ్రూప్-2 అభ్యర్థి ప్రవళిక ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడు శివరాంను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లి కోర్టులో లొంగిపోయేందుకు వచ్చిన శివరాం సరెండర్ పిటిషన్ వేశాడు. ప్రవళిక ఆత్మహత్య కేసు దర్యాప్తులో ఉందని, కేవలం ఎఫ్ఐఆర్ ఆధారంగా రిమాండ్ విధించలేమంటూ శివరాం వేసిన పిటిషన్ ను కోర్టు తిరస్కరించింది. అనంతరం పోలీసులు నాంపల్లి కోర్టు ప్రాంగణంలోనే శివరాంను అరెస్ట్ చేయడం తెలిసిందే. పెళ్లి చేసుకుంటానని శివరాం నమ్మించి మోసం చేయడంతోనే ప్రవల్లిక ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలో ప్రవళిక ఆత్మహత్య విషయంపై శివరాంపై 417, 420, 306 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇదిలావుంటే ప్రవళిక ఆత్మహత్య కేసులో సంబంధం లేని గిరిజన యువకుడిని ఇరికించారని మాజీమంత్రి రవీంద్రనాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ...'కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని గిరిజనులకు రవీంద్రనాయక్ పిలుపునిచ్చారు. డీసీపీ తన ఉద్యోగం కోసం గిరిజన యువకుడిని అన్యాయంగా ఇరికించారు. ప్రభుత్వ అసమర్థ నిర్వాకం వల్లే ప్రవళిక ఆత్మహత్య చేసుకుంది. ప్రవళిక తల్లిదండ్రులను ప్రగతి భవన్‌కు పిలిపించుకుని ప్రలోభ పెట్టారు. లేని కట్టుకథను అల్లి శివరాంను కేసులో అన్యాయంగా ఇరికించారు. ఆధారాలు లేవని కోర్టు చెప్పినా.. అరెస్ట్ చేయటం దుర్మార్గం. ప్రవళిక ఆత్మహత్యను ప్రేమ వ్యవహారంగా కేసీఆర్ ప్రభుత్వం చిత్రీకరించింది. ఎన్నికల్లో ఇబ్బంది అవుతోందని.. తల్లిదండ్రులను ప్రగతి భవన్‌కు పిలిపించి మంత్రి కేటీఆర్ మాట్లాడారు. 12శాతం రిజర్వేషన్లు, పోడు పట్టాల పేరుతో.. కేసీఆర్ గిరిజనులను రెండుసార్లు మోసం చేశాడు. గిరిజనులపై అత్యాచారాలను నియంత్రించటంలో ప్రభుత్వం విఫలం అయిందని రవీంద్రనాయక్ పేర్కొన్నారు.

# ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిపై ఈడీ కేసు

### ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిపై ఈడీ కేసు

### రోడ్డు పనులు పూర్తి చేయకుండానే టోల్ వసూళ్లు

హైదరాబాద్,అక్టోబర్21 : వైసీపీ సీనియర్ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి కుమారుడు, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిపై ఈడీ కేసు నమోదు అయింది. గురువాయూర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ జీఐపీఎల్ కంపెనీ డైరెక్టర్ గా మేకపాటి విక్రమ్ రెడ్డి ఉన్నారు. ఈ కంపెనీ కృష్ణ మోహన్ కన్‌స్ట్రక్షన్స్ కేఎంసీ అనే కంపెనీ అనుబంధ సంస్థ. ఇది మేకపాటి కుటుంబానికి చెందినది. కేరళలో ఓ జాతీయ రహదారి నిర్మాణం కోసం అనుబంధ సంస్థ జీఐపీఎల్ ను ఏర్పాటు చేశారు. రోడ్ పూర్తిగా నిర్మించకుండా.. బస్ షెల్టర్లు కట్టకుండానే టోల్, ప్రకటన చార్జీల రూపంలో భారీగా డబ్బులు సంపాదించినట్లుగా ఈ కంపెనీపై ఆరోపణలుఉన్నాయి. కోల్‌తాలోని భారత్ రోడ్ నెట్‌వర్క్ లిమిటెడ్, త్రిసూర్‌లోని జీఐపీఎల్ కార్యాలయాల్లో సోదాలను నిర్వహించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన అనంతరం ఈ చీటింగ్ కేసు నమోదు చేశారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈ సోదాలు చేపట్టారు. మేకపాటి విక్రమ్ రెడ్డి స్వయంగా నేర పూరిత కుట్రకు పాల్పడ్డారని ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఉద్దేశపూర్వకంగా ఎన్‌హెచ్ఏ1 నిధులు దుర్వినియోగం చేశారని ఈడీ కేసు నమోదు చేసింది. సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు విచారణ చేపట్టారు. 2006లో ఎన్ హెచ్47లోని పనుల అమలుకు సంబంధించి అక్రమాలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఎన్‌హెచ్ఏ1 పాలక్కాడ్‌లో అధికారులతో కలిసి కుట్రలు చేశారు. రోడ్డు నిర్మాణం పూర్తయినట్లు అధికారులతో ధృవీకరణ పత్రాన్ని పొంది మోసం చేశారు. ప్రజల




నుంచి అక్రమంగా టోల్ వసూలు ద్వారా రూ.125 కోట్ల మేర లబ్ధిపొందినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. విక్రమ్ రెడ్డి ఇంట్లో లభ్యమైన నగదును పీఎంఎల్ఏ 202 సెక్షన్ 17 (1-ం)కింద సీజ్ చేశారు. 2006 నుంచి 2016 మధ్యకాలంలో కేరళలోని పాలక్కాడ్‌లో 47వ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన రెండు సెక్షన్ల నిర్మాణ పనుల్లో మేకపాటి విక్రమ్ రెడ్డి అవకతవకలకు పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. దీనివల్ల ఎన్‌హెచ్ఏఐకి సుమారు 102 కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లిందని ఈడీ అధికారులు అంచనా వేశారు. కేసు నమోదు చేయడానికి ముందు ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని కేఎంసీ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. కొన్ని డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. వాటి ఆధారంగానే ఈ చీటింగ్ కేసు నమోదు చేశారని అంటున్నారు. దీనిపై కంపెనీ యాజమాన్యానికి నోటీసులను జారీ చేస్తారని తెలుస్తోంది. పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి.. సాక్ష్యాధారాలను కూడా సేకరించినందుకున మేకపాటి విక్రమ్ రెడ్డిని ఈడీ అధికారులు అరెస్ట్ చేయవచ్చన ప్రచారం జరుగుతోంది.

# రాష్ట్రాభివృద్ధిపైనేకెసిఆర్ దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీకి వ్యతిరేకండగా పోరాడడమే నా డీఎన్ఏలో ఉన్నదని ఆయన తెలిపారు. రేవంత్ రెడ్డి డీఎన్ఏలో ఏమున్నదో కనుక్కోండి. ఏబీవీపీ, బీజేపీ, తెలుగుదేశం పార్టీ ఉన్నదా..? బీఆర్ఎస్ ఉన్నదా..? కాంగ్రెస్ ఉన్నదా..? ఆయన డీఎన్ఏలో ఏమున్నదని అడుగుతున్నానని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎన్ని పార్టీలు మారిండు ఆయన. మీ డీఎన్ఏ, ఆయన డీఎన్ఏ మ్యాచ్ అవుతదలేదు. అది సరి చేసుకోండి. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన దొంగను పక్కన పెట్టుకుని రాహుల్ అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. రాహుల్ విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కరువయ్యారని హరీశ్‌రావు పేర్కొన్నారు. నీ తల్లిని బలిదేవత, బండబూతులు తిట్టిన వ్యక్తికి పీసీసీ అధ్యక్షుడిగా నియమించుకున్నారు. కుటుంబ పాలన అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో గాలి లేదు. అభ్యర్థులను డిక్లేర్ చేస్తలేవు. విషయం లేక రాహుల్, రేవంత్ విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. రాహుల్ గాంధీ తన పేరును రాంగ్ గాంధీగా మార్చుకోవాలి. అబద్ధాలు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడు. ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం కొన్నామని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. మన కేసీఆర్ పండించిన పంటంత కొన్నాడు. ఛత్తీస్‌గఢ్‌లో కేవలం ఎకరానికి 13



క్వింటాల్స్ కొన్నారు. యాసంగిలో ధాన్యం అసలే కొనలేదు కాంగ్రెస్ పార్టీ అని హరీశ్‌రావు మండిపడ్డారు. కర్ణాటకలో ఐదు గంటల కరెంట్ కూడా వస్తలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇది కాంగ్రెస్ పరిస్థితి. తెలంగాణను వచ్చి ఉద్ధరిస్తం అంటే మోసం చేయడం కాదా..? రాజస్థాన్, హిమాచల్‌లోనూ అదే పరిస్థితి. కేసీఆర్ పాలన గొప్పగా ఉంది. మాట మీద ఉండే నాయకుడు కేసీఆర్. మన మేనిఫెస్టోను, పథకాలను కాంగ్రెస్ కాపీ కొట్టింది. రైతుబంధు ఆలోచన సృష్టికర్త కేసీఆర్. కేసీఆర్ మళ్లీ గెలవాలి. మన తెలంగాణ అభివృద్ధిలో పరుగులు పెట్టాలి. కాంగ్రెస్ చేతిలో పెడితే తెలంగాణ ఆగమైపోతదనే విషయం గ్రహించాలని హరీశ్‌రావు సూచించారు.

## గద్దర్ కుమార్తె వెన్నెల కంటోన్మెంట్ నుండి పోటీ

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. గద్దర్ కాంగ్రెస్ పట్ల మృదుస్వభావాన్ని కలిగి ఉన్నారనేది రహస్యమేమీ కాదు, ప్రత్యేకించి తన తరువాతి సంవత్సరాలలో పాలించిన బిఆర్ఎస్ పాలనకు విశ్వసనీయమైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ ను భావించారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశంలో గద్దర్ కుటుంబానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరియు ప్రియాంక గాంధీ వ్యక్తిగతంగా నివాళులర్పించడంతో, వివిధ సందర్భాలలో దివంగత నేతకు తగిన విధంగా అందించాలని కాంగ్రెస్ చూసుకుంది.కాంగ్రెస్‌పై ప్రేమ ఉన్నప్పటికీ, 2018 అసెంబ్లీ ఎన్నికలు మరియు 2019 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయమని వారి ఆహ్వానాలను తిరస్కరించిన గద్దర్ దానిని అధికారికంగా ప్రకటించలేదు. ఇటీవల, అతను సువార్తికుడు కె ఏ పాల్ ప్రజా శాంతి పార్టీతో ముడిపడి ఉన్నాడు. గద్దర్ దళిత నేపథ్యాన్ని కూడా ముఖ్యమైన అంశంగా గుర్తిస్తూనే గద్దర్ కుటుంబాన్ని టికెట్ కోసం పరిగణలోకి తీసుకోవడం ద్వారా కమ్యూనిస్టు అనుకూల, అధికార వ్యతిరేక ఓట్లను ఏకం చేయడంపై కాంగ్రెస్ వ్యూహాత్మకంగా కన్నేసింది.

### ఈ ఎన్నికల్లో పోటీలో ఉంటా- వెన్నెల

కంటోన్మెంట్ లో పుట్టి పెరిగిన చాలా మంది అడుగుతున్నారు. పోటీలో ఉంటారా..అని అందుకే క్లారిటీనిస్తున్న, కాంగ్రెస్ అవకాశం ఇస్తే కంటోన్మెంట్ నుండి పోటీ చేస్తా అని వెన్నెల తెలిపారు. కాంగ్రెస్ నా పేరును పరిశీలిస్తుంది, గద్దర్ కూతురుగా మీ ముందుకు వస్తున్న. ఓట్ల విప్లవం రావాలని గద్దర్ అన్నారు. అందుకే చివరగా నాన్న కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచారు. గద్దర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అని అన్నారు. కానీ ఆయన లేరు. ఆయన వారసురాలిగా నేను పోటీ చేస్తానని వెన్నెల తెలిపారు.

### కాంగ్రెస్ నా బిడ్డకు టిక్కట్టు ఇవ్వాలి - విమల గద్దర్

కాంగ్రెస్ పార్టీ వాళ్ళు టిక్కెట్ ఇస్తామన్నారు తరువాత చప్పుడు చేయట్లేదు. కాంగ్రెస్ పార్టీని అడుగుతున్న టిక్కెట్ ఇవ్వాలని..నా కూతురు ను ప్రజలు గెలిపిస్తారని విమల అన్నారు.

## కొనసాగుతున్న పోలీసుల తనిఖీలు

పైమాటేనని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్ ) వచ్చిన ఈ నెల 9వ తేదీ నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం, మత్తు పదార్థాలు, బంగారం, వెండి, ఆభరణాలు, కానుకల విలువ రూ.307 కోట్ల 2 లక్షలకు పైగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ప్రకటించారు. గడచిన 24 గంటల్లో రూ.9.69 కోట్ల నగదు పట్టుబడగా.. ఇప్పటి వరకు రూ.105.58 కోట్ల గదుజి పట్టుబడింది. శుక్రవారం ఉదయం నుంచి రూ.కోటి 35 లక్షల విలువైన మద్యం పట్టుబడగా.. స్వాధీనం చేసుకున్న మొత్తం సరుకు విలువ రూ.13.58 కోట్లు. అలాగే 24 గంటల్లో రూ.72 లక్షల విలువైన 232 కిలోల గంజాయి పట్టుబడింది. ఇప్పటి వరకు మొత్తం రూ.15.23 కోట్ల విలువైన 3,672 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గడచిన 24 గంటల్లో రూ.3.81 కోట్ల విలువైన బంగారు, వెండి ఆభరణాలు పట్టుబడ్డాయి. ఇప్పటి వరకు మొత్తంగా 202 కిలోల బంగారం, 894 కిలోల వెండి, 190 క్యారట్ల వజ్రాలు, ఐదు గ్రాముల ప్లాటినం స్వాధీనం చేసుకు న్నారు. మొత్తం స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.145.67 కోట్లు. అదేవిధంగా వీటితో పాటు రూ.26.93 కోట్ల విలువైన ఇతర కానుకలు పట్టుబడ్డాయి.

# సెటిలర్ల ఓట్ల పేరిట రాజకీయ వ్యాపారం !

ఎపి విడిపోయిన తరవాత తెలంగాణలో ఆంధ్రా సెటిలర్లు కొంత ఆందోళనకు గురైన విషయం వాస్తవం. మిగతా రాష్ట్రాల ప్రజల్లో ఇలాంటి భయాందోళన ఎప్పుడూ లేదు. కానీ తెలంగాణ ఉద్యమ సమయం నుంచే ఆంధ్రా సెటిలర్లలో ఓ రకమైన ఆందోళన కొనసాగుతూ వచ్చింది. అయితే తెలంగాణ విడివడ్డాక ఈ పదేళ్లలో వారు ఏనాడు కూడా తాము సెటిలర్లమనే భావన వ్యక్త పరచలేదు. ఇతర ప్రాంతాల వారు ఇక్కడ స్థిరపడ్డట్లుగానే వారూ స్థిరపడ్డారు. వారు తెలంగాణలో భాగమైపోయారు. ఎంతగా అంటే ఉమ్మడి ఎపి కన్నా.. విడివడ్డ తెలంగాణలోనే వారు సంతోషంగాను..భయరహితంగానూ ఉన్నారు. హైదరాబాద్ తమదే అన్నంత బంధంతో వారు పెనవేసుకుని పోయారు. ఈ క్రమంలో ఇప్పుడు సెటిలర్లు అన్న పదానికి తెలంగాణలో అర్థం లేదు..అలాగే అలాంటి పదప్రయోగం కూడ ఎక్కడా జరగడం లేదు. ఓ రకంగా ప్రభుత్వం పరంగా కావచ్చు.. రాజకీయపరంగా కావచ్చు..వారికి దక్కిన హామీగా చూడాలి. అలాగే వారు కూడా ఏనాడూ తాము విడిపోయామన్న బాధను కూడా ఎక్కడా వ్యక్త పరచడం లేదు. తమకు రెండు రాష్ట్రాలు ఒక్కటే అన్న భావనలో ఉన్నారు. ఇది కూడా ఓ మంచి పరిణమాంగా చూడాలి. ఈ క్రమంలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో వారు స్వేచ్ఛగా ఓటు వేశారు. ఇప్పుడు కూడా అలాంటి వాతావరణంలోనే ఉన్నారు. కానీ ఇటీవలి ఘటనలు మరోమారు వారిని ఆందోళనకు గురిచేసేవిగా మారాయి. చంద్రబాబు స్కిల్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన తరవాత వస్తున్న ఎన్నికలు కావడంతో కొందరు పనిగట్టుకుని వారి మనోభావం ఇది.. అన్న రీతిలో విశ్లేషణలు చేస్తున్నారు. కొన్ని పత్రికలు, మీడియా సంస్థలు పనిగట్టుకుని ఇలాంటి పిచ్చికూతలు కూస్తున్నాయి. నిజానికి వారు ఇలాంటి ఆలోచనలేవీ చేయడం లేదు. చంద్రబాబు అరెస్ట్‌కు ఓటింగ్‌కు లంకెపెట్టాలని అనుకోవడం లేదు. సాఫీగా సాగుతున్న వారి జీవితాల్లో కొందరు వంకరగా చూస్తున్న తీరే ఆందోళన కలిగిస్తోంది. విద్య, ఉద్యోగం, ఉపాధి, వ్యాపార అవసరాల నిమిత్తం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటువారు ఇటు..ఇటు వారు అటు అన్నట్లుగా వెళ్లారు. ఆంధ్రాకు చెందిన లక్షలాది మంది తెలంగాణ రాష్ట్రంలో అనేక దశాబ్దాల క్రితమే స్థిరపడ్డారు. ఇక్కడే ఇళ్లు కట్టుకుని, పొలాలు కొనుక్కుని, వ్యాపారలు పెట్టుకుని స్థిరపడ్డారు. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోనే ఇరవై లక్షలకు పైగా ఆంధ్రా ప్రాంతానికి చెందిన జనాభా ఉన్నట్లు గణాంకాలు తెలియ చేస్తున్నాయి. అదే విధంగా నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలతో పాటూ ఇతర తెలంగాణ జిల్లాల్లో పది లక్షల వరకు ఆంధ్రులు స్థిరపడినట్లు అవే గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీరంతా సెటిలర్లుగా ముద్ర పడినా ఏనాడు ప్రాంతవాసులుగా జగడాలకు దిగిన దాఖలాలు లేవు. రాష్ట్ర విభజన జరిగిన సమయంలో తెలంగాణలో స్థిరపడిన ఆంధ్రులు అందరూ వారి స్వరాష్ట్రానికి వెళ్ళిపోతారని అనేక వార్తలు షికారు చేశాయి. కానీ అలాంటిదేమీ జరక్కపోగా, అనేకులు మళ్లీ వచ్చి హైదరాబాద్‌లో కొత్తగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇక్కడ రియల్ వ్యాపారంలో వారిదే పైచేయికూడా. కేవలం హైదరాబాద్‌లోని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలలో బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు విభజన కారణంగా మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లారు. అమరావతికి మంచి ఊపు ఉంటుందన్న భావనలో కొద్ది మంది స్థిరాస్తి వ్యాపారులు, చిన్న, మధ్య తరహా వ్యాపారవేత్తలు అక్కడికి వెళ్ళడం జరిగింది. అలా హైదరాబాద్ నుంచి వెళ్ళిన వ్యాపార వేత్తలు అక్కడ ఎక్కువకాలం మనుగడ సాగించలేక తిరిగి హైదరాబాద్‌కు తిరిగి వచ్చారన్నది కూడా అంతే వాస్తవం. ఈ పరిణామానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు కావచ్చు..తెలంగాణలో ఉన్న అవకాశాలు కూడా కావచ్చని గుర్తించక తప్పదు. ఇందులో కుల రాజకీయ పరిణామాలు కూడా ఉన్నాయి. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో స్థిరపడిన ఆంధ్రులు అందరూ ఎటువంటి ఆటంకాలు లేకుండా సుహృద్భావ వాతావరణంలో తమ జీవనయానం కొనసాగిస్తు న్నారు. ప్రశాంతంగా తమ పనితాము చేసుకుంటూ పోతున్న తెలంగాణ ఆంధ్రులను రాజకీయాలలోకి లాగి వారి ఓట్లను తమ ఖాతాలో వేసుకునేందుకు రాజకీయ పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో తప్పులేదు. కానీ చంద్రబాబు అరెస్ట్‌కు దీనికి లంకె పెట్టి వారిని టిడిపికి నిఖార్సయిన మద్దతుదారులుగా చిత్రీకరించడమే సరికాదు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ సందర్భంగా కొంత మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ ప్రాంతంలో వేలాదిగా ఒకచోట చేరి నిరసన వ్యక్తం చేశారు. ఐటి ఉద్యోగుల నిరసనలు హైటెక్ సిటీ ప్రాంతానికి పరిమితం అయ్యాయి. ఇదంతా చంద్రబాబు మీద ఉన్న అభిమానంతో చేసిందే కావచ్చు. కానీ ఇక్కడ స్థిరపడ్డవారిని కేవలం టిడిపికి చెందినవారుగా చూపుతూ ఓట్లవేట పెట్టడం సరికాదు. ఎందుకంటే వారు తమకు నచ్చినవారికి ఓటేసుకునే స్వేచ్ఛను కలిగి ఉన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో రాష్ట్రం అంతా ఉద్యమాలు చేసినా ఎక్కడా ఆంధ్రాప్రాంత వారి భద్రతకు ఎలాంటి భంగం వాటిల్లలేదు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని రెండు రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ పరి ణామాలతో ముడిపడిన అంశం కనుక వారి ఓట్లు ఎటు అంటూ కొం దరు..తమకే అంటూ కొన్ని పార్టీల వారు చేస్తున్న ప్రయత్నాలు మాత్రం ఏవగింపుగా ఉన్నాయి. చంద్రబాబు అభిమానులగా వారిని చిత్రీకరించి లబ్దిపొందేలా కొన్ని పార్టీలు చేస్తున్న ప్రయత్నాలు కూడా సరికాదు. హైదరాబాద్‌లోని వివిధ కంపెనీలలో విధులు నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐటి ఉద్యోగులను ఓ వర్గానికి చెందిన వారుగా చూడరాదు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు వారిని రాజకీయా లకు వాడుకోవాలని చూడడం ఏమాత్రం సమర్థనీయం కాదు. చంద్ర బాబు సామాజిక వర్గానికి చెందిన కులస్థులు కొందరు రాజకీయ పార్టీ ల పంచనచేరి వారి మద్దతు తమకే అని ప్రాచరం చేసుకోవడం కూడా సరికాదు.

# నిబద్ధత గల నేత నాయిని

**అక్టోబర్ 22... నాయిని నర్సింహారెడ్డి వర్ధంతి**



**(రామ కిష్టయ్య సంగన భట్ల)**
**94405 95494**

నాయిని నర్సింహారెడ్డి నల్గొండ జిల్లా నేరెడుగొమ్ము గ్రామంలో 12 మే 1944న పుట్టి, అక్కడే పెరిగాడు. ఆయన హెచ్ఎస్సి వరకు విద్యను అభ్యసించాడు. మొదట వి.ఎస్.టి పరిశ్రమలలో కార్మిక సంఘం నాయకుడు. ప్రధానంగా 1969 లో తెలంగాణ ఆందోళనలో చురుకైన పాత్రను పోషించాడు. జనతా పార్టీ నుండి తన రాజకీయ వృత్తిని ప్రారంభించాడు. చురుకైన విద్యార్థిగా ఉంటూ వచ్చిన నాయిని ఆ ప్రాంతంలో జరిగే ప్రగతిశీల ఉద్య మాల్లో పాల్గొంటుండే వాడు. ఈ క్రమంలోనే 1958 జనవరి 26వ తేదీన సోషలిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నాడు. ఈ పార్టీ సమావేశం నాగార్జున సాగర్లో జరగగా దానికి సోషలిస్టు నాయకుడు బద్రి విశాల్ పిత్తి హై ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 1970 లలో హైదరాబాద్‌కు వలస వచ్చినందున హైదరాబాద్‌లో క్రియాశీల రాజకీ యాలకు దిగారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలో 1978లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఒకవైపు ఇందిరా కాంగ్రెస్ నుంచి అప్పటి కార్మిక మంత్రి టి.అంజయ్య, మరో వైపు రెడ్డి కాంగ్రెస్ నుంచి గతంలో కార్మిక మంత్రిగా పనిచేసిన జి.సంజీవరెడ్డి లతో ఆయన ఢీ కొన్నారు. ఆ ఇద్దరినీ ఓడించాడు. 2,167 ఓట్ల మెజార్టీతో గెలుపొంది సంచలనం సృష్టించి జెయింట్ కిల్లర్ గా ఖ్యాతి పొందాడు. 1985లో రెండోసారి, 2004లో మూడోసారి అదేస్థానం నుంచి గెలుపొందాడు. ముషీరా బాద్ నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 2005 నుండి 2008 వరకు వై.ఎస్. రాజ శేఖర్ రెడ్డి కేబినెట్‌లో సాంకేతిక విద్య మంత్రిగా పనిచేశాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తెరాస ఏర్పాటు చేయగా, కెసిఆర్ మరియు టిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులతో చురుకైన పాత్రలో పాల్గొన్నాడు.



వైఎస్ రాజశేఖర రెడ్డి కేబినెట్ నుంచి టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకు, అమెరికాలో ఉన్న నాయిని అక్కడి నుంచే నేరుగా తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు పంపి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఏర్పాటు విషయంలో తన నిబద్ధతను చాటుకున్నాడు. ఆయన 2014 నుండి 2018 వరకు తెలంగాణ రాష్ట్ర హోంమంత్రిగా ఉన్నాడు. ఆయన తెలంగాణ మొదటి హోంమంత్రి. జైళ్లు, ఫైర్ సర్వీసెస్, సైనిక్ వెల్ఫేర్, లేబర్, ఎంప్లాయ్‌మెంట్‌తో సహా దస్త్రాల బాధ్యతలు స్వీకరించాడు. ఆయన తెలంగాణలో గవర్నర్ నామినేట్ చేసిన లెజిస్లేటివ్ కౌన్సిల్ (ఎంఎల్‌సి) సభ్యుడు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో, అవసరం ఉన్నవారికి సాయం చేయడంతో ఆయనది అందె వేసిన చేయి. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, బుల్లెట్ పై తిరుగుతూ, బుల్లెట్ నర్సన్న, మీసాల నర్సన్నగా సుపరిచితుడు. 1978లో నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రమీజాబీ అత్యాచార సంఘటన లో నాయిని బాధితురాలి పక్షాన సుదీర్ఘ పోరాటం చేశాడు. నాయిని నరసింహారెడ్డి గత సంవత్సరం అక్టోబర్ 22న మృతి చెందారు. 76 ఏళ్ల రెడ్డి కరోనా బారినపడి, కోలుకొని మళ్లీ అస్వస్థతకు గురయి, ఆక్సిజన్ పడిపోవడంతో గత అక్టోబర్ 13న తిరిగి జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా, పరిస్థితి విషమంగా మారి నర్సింహరెడ్డి వెంటిలేటర్, డయాలసిస్ చికిత్సలో పొందుతూ ఊపిరితిత్తుల దెబ్బతినడంతో మరణించాడు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**‘ ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, “ నేటి కథ” శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# బద్ధకస్తుడు




ఒకప్పుడు ఒక రాజు అనే యువకుడు ఉండేవాడు. అతడికి తమ్ముడి వరుస అయిన హరి ఉండేది. ఒకరోజు ఉదయం రాజు “ఏదైనా పని చేసుకుని డబ్బు సంపాదించవ చ్చు కదా హరి’ అని సలహా ఇచ్చాడు. “నాకు పని ఇవ్వడానికి ఎవరు కూడా ఇష్టపడరు. ఎందుకంటే నా శత్రువులు నేను చాలా బద్ధకస్తుణ్ణి అని తప్పుడు ప్రచారం చేశారు.” అని హరి బదులిచ్చాడు. హరి మాటలతో రాజు హృదయం కరిగి “నీవు వెంటనే వెళ్లి రాజ భవనంలోని ధనాగారంలో ఉన్న డబ్బును సూర్యాస్తమయం వరకు లెక్కించే పని చేయి. పనికి తగ్గ ఫలితం ఉంటుంది “ అని చెప్పాడు. హరి ఇంటికి వెళ్లి తన భార్యతో విషయం చెప్పాడు. వెంటనే వెళ్లి వజ్రాలు, బంగారు నాణెములు వేరు చేస్తూ లెక్కించే పని చేయమని భార్య కూడా సలహా ఇచ్చింది. కానీ హరి మాత్రం సరైన విధంగా ఆలోచించకుండా ముందు భోజనం పెట్టు కడుపునిండా తినాలి అని చెప్పాడు. భార్యా ఎట్టిన భోజనం తిన్న తర్వాత ఓ గంటసేపు విశ్రాంతి తీసుకున్నాడు. తర్వాత నెమ్మదిగా లేచేసరికి మధ్యాహ్నం అయింది. వెంటనే బ్యాగ్ సర్దుకుని రాజ భవనానికి బయలుదే రాడు. అది ఎండాకాలం కావడంతో మార్గ మధ్యంలో అలసిపోయిన హరి కాసేపు చెట్టు కింద ఆగి విశ్రాంతి తీసుకున్నాడు. అనుకోకుండా అక్కడ నిద్రపో యాడు. లేచేసరికి పొద్దు వాలుతుంది. హడావిడిగా లేచి ధనాగారం చేరుకున్నాడు. కానీ అప్పటికే చీకటి పడుతున్నందున భటులు తలుపులు మూసివేశారు. దీనితో చింతిస్తూ చేసేది లేక తన ఇంటిని చేరుకున్నాడు. సమయం విలువ పాటించక రాజు ఇచ్చిన అవకాశాన్ని హరి కోల్పోయాడు.

**కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
**9441561655**

# వ్యక్తిగత దూషణలకు జనసేనలో తావులేదు



**చర్చల్లో పార్టీ విధానాలకు కట్టుబడి మాట్లాడాలి**

**ప్రజా ఉపయోగ అంశాలపై బలంగా మాట్లాడాలి**

**వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**జనసేన అధికార ప్రతినిధులతో సమావేశంలో పవన్ కళ్యాణ్**

అమరావతి,అక్టోబర్21 : జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులతో పవన్ కళ్యాణ్ సమావేశం అయ్యారు. టీడీపీతో పొత్తు, వైసీపీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. చర్చల్లో పార్టీ విధానాలకు కట్టుబడి మాట్లాడాలి.. వ్యక్తిగత అభిప్రాయాలు, దూషణలకు తావు లేదు.. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో అధికార ప్రతినిధులది గురుతర బాధ్యత అని చెప్పుకొచ్చారు. ప్రజా ఉపయోగ అంశాలపై బలంగా మాట్లాడాలి.. ఎవరైనా ఒక నాయకుడు ప్రభుత్వ పాలసీలకు ఆటంకం కలిగించినప్పుడు అతని విధానాలు, చేసిన తప్పుల గురించి బలంగా ప్రస్తావించండి అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. కులాలు, మతాల గురించి మాట్లాడాల్సినప్పుడు రాజ్యాంగానికి లోబడి మాత్రమే మాట్లాడాలి అని పవన్ కళ్యాణ్ తెలిపారు. అన్ని మతాలను ఒకేలా గౌరవించాలని, దేవాలయం, చర్చి, మసీదులపై దాడులు జరిగినప్పుడు ఒకేలా స్పందించాలి.. ముఖ్యంగా టీవీ చర్చలకు వెళ్లే వారు రాజకీయాలు, సమకాలీన అంశాలు, ప్రజా సమస్యలపై లోతుగా అధ్యయనం చేయండి అని ఆయన అన్నారు. అనవసర విషయాలు, వ్యక్తిగత దూషణలు సమాజానికి హాని చేసే విధంగా చర్చలు ఉండకూడదు.. సోషల్ మీడియాకు అనవసరమైన ఇంటర్వ్యూలు ఇవ్వొద్దు.. వాటివల్ల కొన్నిసార్లు లేనిపోని అనుమానాలకు తావిచ్చే ప్రమాదం ఉంది అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అదే విధంగా సోషల్ మీడియాలో వచ్చిన ఒక సమాచారాన్ని నిర్ధారించుకోకుండా మరొకరికి పంపడమో, దానిపై హడావిడి చేయడమో వద్దు అని పవన్ చెప్పారు. పార్టీ ప్రతినిధిగా ఉంటూ సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టవద్దు.. పార్టీ ప్రతినిధులు కేవలం పార్టీ కోసం మాత్రమే మాట్లాడాలి.. నా సినిమాలు, కుటుంబ సభ్యులపై వచ్చే విమర్శలపై కూడా స్పందించవద్దు.. అలా స్పందించుకుంటూ వెళ్తే మన లక్ష్యం పక్కదారి పట్టే అవకాశం ఉంది.. జీరో బడ్జెట్ రాజకీయాలనే అంశం మీద నేను అభిప్రాయాలు చెప్పలేదు.. అదెలా పుట్టిందో తెలియదుగాని నేను జీరో బడ్జెట్ పాలిటిక్స్ చేస్తానని ఆయన ప్రచారం చేశారు.. ఓట్లను నోట్లతో కొనే వ్యవస్థను మార్చే విధానం గురించే నేను మాట్లాడాను అని పవన్ కళ్యాణ్ అన్నారు. అంతేగానీ ఎన్నికల ప్రక్రియలో కార్యకర్తలకు మంచినీళ్లు, టీ కూడా ఇవ్వకుండా పని చేయించుకోవడం గురించి కాదు.. ఈ వ్యవస్థలో మార్పు ఇప్పటికప్పుడు సంభవిస్తుందని అనుకోవడం లేదు.. రాజకీయాల్లో ఎప్పుడూ శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు.. మన పార్టీ కమ్యునిస్టులతో కలసినా, బీజేపీతో కలసినా, టీడీపీతో పొత్తు ఉన్నా అది రాష్ట్ర ప్రజలకు మేలు చేయడానికే విషయాన్ని చర్చల్లో అవసరం అయిన సందర్భాల్లో ప్రస్తావించాలి అని ఆయన తెలిపారు. ఏ రాజకీయ పార్టీకి, ఏ నాయకుడికీ నేను వ్యతిరేకం కాదు అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా వారు నన్ను దూషించినా శత్రువుగా పరిగణించను.. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఎవరిని ఎప్పుడు కలవాల్సి వస్తుందో కూడా మనం చెప్పలేం.. ఒక్కోసారి మన ప్రత్యర్థి పార్టీ నాయకుల్ని కూడా కలవాల్సిన సందర్భాలు కూడా రావొచ్చు..

# రాహుల్ గాంధీ పర్యటన కాంగ్రెస్‌లో ఉత్తేజం



పర్యటన ఉత్సాహాన్నిచ్చిందని, రాహుల్ గాంధీ ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువాదం చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని జీవన రేకది అన్నారు. రాహుల్ గాంధీ మాటలు..ప్రసంగం ప్రజల గుండెలకు హత్తుకునేలా సాగింది అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.బలహీన వర్గాల జనాభా సుమారు 50 నుండి 60 శాతం ఉంటే కేవలం 25శాతం రిజర్వేషన్లు అమలవుతోందని, బలహీన వర్గాల కుల గణన చేపట్టి రిజర్వేషన్లు 25 శాతం. నుండి 40శాతం రిజర్వేషన్లు పెంచాల్సిన ఆవశ్యకత ఉందని, మైనార్టీ, అల్ప సంఖ్యాకవర్గాల రిజర్వేషన్లు కూడా పెంచాలి. కుల గణన చేపడితే రిజర్వేషన్ల పెంపు సాధ్యమైతదని జీవన రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ కు చిత్త శుద్ధి ఉంటే కుల గణన జరిగేదని, బీసీల కుల గణన చేపడితే బీసీ జనాభాకు అనుగుణంగా ఏ మేరకు నిధుల కేటాయింపు వంటి అంశాలపై స్పష్టత వచ్చేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీ కుల గణనపై అంకితభావం కొరవడిందని విమర్శించారు.ఆత్మబలిదానాలతో ఏర్పడిన రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చలేదని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగైతాయని భావిస్తే, దశాబ్దా కాలంలో ఉద్యమ ఆకాంక్షల అమలులో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యమే సామాజిక తెలంగాణ నిర్మాణం అయితే వాస్తవంగా రాష్ట్రంలో కొనసాగుతున్న పెట్టుబడి దారి పాలన, నియంతృత్వ పాలనకు చరమ గీతం పాడి, సామాజిక తెలంగాణ ఏర్పాటు దిశలో అందరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని జీవన రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఎస్సి సబ్ ప్లాన్ ను, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధిగా పేరు మార్చి, కేటాయించిన నిధులు వెచ్చించకపోతే మరో సంవత్సరం క్యారీ ఫార్వర్డ్ చేసే నిబంధన చేర్చి, దళితుల పట్ల ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతోంది. దళితులకు కేటాయించిన 40వేల కోట్లు ఖర్చు చేయకుండ దారి మళ్లిస్తున్నారు. నిధులు దారి మళ్లింపును కప్పి పుచ్చుకునేందుకు దళిత బంధును తెరపైకి తీసుకువచ్చి, దళితులను ఆశల పల్లకిలో ఊరేగించారు.వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న మూసివేసిన కర్మాగారాన్ని పునః ప్రారంభిస్తాం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు చక్కెర కర్మాగారం ఎందుకు పున: ప్రారంభించలేదని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదం. చక్కెర కర్మాగారం మూతబడింది ఎప్పుడో తెలుసా అని నిలదీశారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చక్కెర కర్మాగారం మూసివేశారు. టీడీపీ పాలనలో చక్కెర కర్మాగారంలోని 51 శాతం ప్రభుత్వ వాటా విక్రయించి, ప్రైవేట్ పరం చేశారు. ప్రైవేట్ రంగంలోనైనా చక్కెర కర్మాగారం కొనసాగింది. ప్రైవేట్ రంగంలోని చక్కెర కర్మాగారం ప్రభుత్వపరంగా నిర్వహించాలని డిమాండ్ తెరపైకి వచ్చింది. దివంగత మంత్రి రత్నాకర్రావు ప్రైవేట్ రంగంలో కొనసాగుతున్న చక్కెర కర్మాగారంను ప్రభుత్వపరంగా నిర్వహించాలని నిర్ధిష్టంగా నివేదికలో పేర్కొన్నారు. పసుపు బోర్డు 100 రోజుల్లో తెస్తామని అరవింద్ హామీ ఇచ్చినట్లుగా 2014లో 100 రోజుల్లో ప్రభుత్వ పరంగా చక్కెర కర్మాగారాన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేట్ రంగంలో కొనసాగుతున్న చక్కెర కర్మాగారాన్ని ప్రభుత్వ పరంగా నిర్వహించాల్సి ఉండగా, ఉన్నదాన్ని మూసివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమగ్ర కుటుంబ సర్వేతో తెలంగాణ సమాజ స్వరూపం అద్దంపట్టినట్టు కనపడుతుందని, తెలంగాణలో చేపట్టే సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు కొలబద్దగా మారుతుందని కేసీఆర్ చెప్పారు. బీవండి, దుబాయ్ నుండి వచ్చారు. సమగ్ర సర్వేలో కులం, వృత్తి వివరాలు, జీవన విధానం గణన చేపట్టారు.సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బహిర్గతం ఎందుకు చేయడం లేదు.. అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిలదీశారు. బలహీన వర్గాల ఆర్థిక అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం చేపట్టేందుకు సలహాలు, సూచనల కోసం 2018లో తెలంగాణ రాష్ట్రం నుండి చట్ట సభలకు ఎంపికైన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు రెండు రోజులపాటు సమావేశంలో చర్చిస్తే, సూచనలు చేస్తే ఐదేళ్లు గడుస్తున్నా..నేటికీ వేదిక బహిర్గతం చేయడం లేదు. సమగ్ర కుటుంబ సర్వే నివేదికను బహిర్గతం చేయాలని సీఎం కేసీఆర్కు చెప్పా

prajamantalau daily pages (21-10)_times of varha main (13-2).qxd 10/22/2023 12:02 AM Page 4



# శాంతియుత సమాజమే పోలీసులు లక్ష్యం

**పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం**

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఎస్పీ సంప్రీతి సింగ్**

**విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి**

**పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,**

**కుటుంబ సభ్యులకు పరామర్శ**



జగిత్యాల అక్టోబర్ 22 (ప్రజా మంటలు) : విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డే ను పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఐఏఎస్ , జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీంరావ్ పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 189 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ ఎస్పీ భీంరావ్ చదివి వినిపించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణార్థం పోలీస్ ఫ్లాగ్ డే ను నిర్వహిస్తోంది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ , కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరుపేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సంక్షేమ0 చూడడం,వారికి ఆర్థిక పరమైన ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందచేసి వారికి మానసిక బలం చేకూర్చడమే పోలీసుల అమరవీరుల మనం అందించే నిజమైన నివాళి. మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు గుర్తు చేసుకుంటూ వారికీ జోహారులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ... పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించే పోలీసు శాఖ చేసిన కృషి అభినందనీయమని ప్రశంసించారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు ప్రభాకర రావు, భీంరావ్, డిఎస్పీలు రవీంద్ర కుమార్, వెంకటస్వామి, సురేష్, డి.వి రంగారెడ్డి ఎస్ ,బి సి సి ఎస్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు,సి.ఐ లు, ఎస్.ఐ లు పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకుడు



రాయికల్ అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : రాయికల్ మండల వస్తాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గడ్డం తిరుపతి రెడ్డి, గడ్డం దీపక్ రెడ్డి ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సమక్షం లో బి అర్ ఏస్ పార్టీ లో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశ్విని జాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఎంపీటీసీ ఫోరం నాగరాజు,మండల కో ఆప్షన్ సభ్యులు ముఖీద్,జిల్లా రైతు బందు సమితి సభ్యులు లాల్ చావుల రాజన్న, వైస్ చైర్మన్ బార్కం మల్లేశం,నాయకులు సాయ గౌడ్,మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఉప్పుల సాంబశివారెడ్డి



జమ్మికుంట అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మడిపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల సాంబశివారెడ్డి ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మడిపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారిచేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తానని సాంబశివారెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ అధిష్టానం కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా దుర్గ దేవి కళ్యాణ మహోత్సవం

**అన్నదానం కార్యక్రమం నిర్వహించిన స్వాములు..**





ఇబ్రహీంపట్నం అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : దుర్గాదేవి శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ గ్రామంలో దుర్గాదేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా ఉత్సవ విగ్రహాలను డప్పు సప్పులతో మంగళహారతులతో ఊరేగింపుగా తీసుకొని వారి మండప ఆవరణలో దుర్గాదేవి స్వామి అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలతో పాటు, చండి మహా యజ్ఞాలు అక్షరాభ్యాసం కుంకుమార్చనలు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా నవదుర్గ కమిటీ సభ్యులు చెదలు గంగాధర్, అనురెడ్డి దేవేందర్, కాస రమేష్, నల్ల మహేష్ ,అనురెడ్డి శ్రీకాంత్, బాస రాజేందర్, కాస మహేందర్, విగ్నేష్, దీక్షిత్, మనోజ్, దినేష్, రవి, గోపిరాజు, దామెర రాజు, పల్లె మీద మహేందర్, బందల రాజేష్, గడ్డం శ్రీనివాస్, ఆవారా శీను, నాయిని ముత్తన్న, నాయకులు ఎలాల దశత్ రెడ్డి, ఆనంద్, మహేష్, జనార్ధన్ మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## బాలాత్రిపురా సుందరి దేవిగా దర్శనం..

**సామూహిక కుమారి పూజ..**



జగిత్యాల అక్టోబర్ 22 (ప్రజా మంటలు) : జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం ఆవరణలో శ్రీ చక్ర సమేత గాయత్రీ మాత, శ్రీ గాయత్రీ దుర్గాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి 7వ రోజు అమ్మవారు శ్రీ బాలాత్రిపురా సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం నిత్య పూజ, మంత్రపుష్పం, నిర్వహించారు. సాయంత్రం వసంతోత్సవంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో నక్షత్ర హారతి స్వీకరించి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా అమ్మవారి సన్నిధిలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం కార్యనిర్వాహక సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.



## బీ.ఆర్.ఎస్ లో చేరిన యువకులు

సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ కు చెందిన పలువురు బీజేపీకి చెందిన 30 యువకులు యువకులు శనివారం బీ.ఆర్.ఎస్ లో చేరారు. బన్సీలాల్ పేట డివిజన్ బీ.ఆర్.ఎస్ ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశన్ రాజు ఆధ్వర్యంలో వీరు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ సమక్షంలో బీ.ఆర్.ఎస్ లో చేరారు. వీరి మెడలో గులాబి కండువా కప్పిన మంత్రి బీ.ఆర్.ఎస్ లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా యువకులు మాట్లాడుతూ..గత కాంగ్రెస్ పదేళ్ళ పాలనలో మర్రి శశిధర్ రెడ్డి కేవలం ఢిల్లీకి పరిమితమై , స్థానిక అభివృద్ధిని గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ లో ప్రజలను పట్టించుకోని మర్రి శశిధర్ రెడ్డి ఇప్పుడు బీజేపీ లో ఏం చేస్తారని ప్రశ్నించారు. కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, బీ.ఆర్.ఎస్ పాలనకు ఆకర్షితులై తాము పార్టీ మారామని, మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్, పార్టీ ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశన్ రాజు, ఐడీహెచ్ కాలనీ ప్రెసిడెంట్ అంగముత్తు శ్రీనివాస్, నాయకులు ఎం.సురేశ్, గజ్జెల శ్రీను, దక్షిణామూర్తి, వినోద్, నాగులపల్లి మల్లేశ్, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో కాళరాత్రి దేవిగా దర్శనం

(రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : క్షేత్రస్థ శ్రీరామ లింగేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా శ్రీశారదామాత కాళరాత్రి మాత రూపధారిణియై అవతరించి, ప్రత్యేక పూజల ందుకున్నది. దుర్గామాత సప్తమ స్వరూపం కాళరాత్రి దేవిగా ప్రసిద్ధి గాంచింది. ఆమె శరీరం ఘనాంధకార సమంగా కాలవర్ణంగా ఉంటుంది. శిరోజాలు చెల్లా చెదురై ఉంటాయి. గళ సీమలో విద్యుత్ సమంగా భాసిల్లే హారం, గోళాకార బ్రహ్మాండ సమ త్రినేత్రాలు, నాసిక నుండి భయంకర ప్రజ్వలిత జ్వాలలు బహిర్గతమయ్యే రూపం ఆమెది. గార్ధభ వాహనయై, పైకి లేచి ఉన్న దక్షిణ హస్తం వరద హస్తం ద్వారా వరాలను ప్రసాదిస్తుంది. దక్షిణంగా క్రింది భాగంలోని చేయి అభయ ముద్రలో, వామభాగంలో పైకి లేచిన చేయిలో లోహకంటకం, క్రింది హస్తంలో ఖడ్గమూ ఉంటాయి. కాళరాత్రి దేవి రూపం చూడ భయంకరంగా ఉన్నా, సర్వదా అమె శుభ ఫలాలనే అందిస్తుంది. అందుకే ఆమెను శుభంకరి అంటారు. నవరాత్రులలో ఏడవ దినానికి ప్రత్యేకత ఉంది. ఏడవ దినాన సాధకుని మనస్సు, సహస్రాకార చక్రంలో (మిగతా లయమై ఉండి, సాధకునకై బ్రహ్మాండం లోని సిద్ధి ద్వారాలన్నీ తెరుచు కుంటాయి. అతని మనస్సు కాళరాత్రి దేవి స్వరూపంలో లయమై ఉంటుంది. తద్వారా పాప, విఘ్న సర్వస్వం నశిస్తాయి. కాళరాత్రి దేవి దుష్టులను నాశనం చేస్తుంది. దైత్య దానవ రాక్షస భూత ప్రేతాదులు జనని నామ స్మరణ మాత్రం చేతనే పారిపోతాయి. ఈమె ఉపాసన వల్ల అగ్ని, జంతు, శత్రు, రాత్రి భయాలుండవు. యమ, నిమయ, సంయమాలను పాటించి ఆమెను ఉపాసించాలి.

**కాళరాత్రి దేవికి ప్రత్యేక పూజలు**

శనివారం రామలింగేశ్వరాంతర్గత శారదా దేవి మందిరాన దేవ స్థానం ఇఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్, కిరణ్, సీ. అ. శ్రీనివాస్, రామయ్య నేతృత్వం లోని పునరుద్ధరణ కమిటీ పర్యవేక్షణలో, ఆస్థాన వేదపండి తులు బొజ్జా రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ నేతృత్వంలో, పాలెపు సందీప్ శర్మ, నంబి అరుణ్, దేవళ్ళ సాయి, అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ తదితరులు కలశ, గణపతి పూజలు, చతుష్షష్ఠి పూజలు, సప్త శతి పారాయణాలు, లలితా సహస్రనామ పారాయణాలు, లలితా అష్టోత్తర కుంకుమార్చ నాది ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ కార్య క్రమంలో అధిక సంఖ్యా కులైన భక్తులు పాల్గొన్నారు. అలాగే శ్రీన ర్మదేశ్వర మందిరంలో ప్రతిష్ఠిత దుర్గామాతకు వేదవిదులైన మధు శంకర శర్మ, చంద్రమౌళి శర్మల ఆధ్వర్యంలో, టిటిడిలో కాసర్ల వంశీ కృష్ణ, ప్రశాంత్ శర్మ, బాలకృష్ణ, వంశీకృష్ణ ఆధ్వర్యంలో లలితా సహస్ర నామార్చనలు, చండి పారాయణం, చతుష్షష్టి పూజలు నిర్వహించారు. దుర్గ గాయత్రి శివాలయంలో సీతారామశర్మ, కన్యకా పరమేశ్వరి ఆలయం లో శరన్నవరాత్రి ప్రత్యేక పూజాదులు నిర్వహించారు.

## మైనార్టీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అస్రార్ ఖురేషి నియామకం



మహాదేవపూర్ అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : మహాదేవపూర్ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా అస్రార్ ఖురేషి నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా చైర్మన్ అబ్దుల్ ఫజిల్ అందజేశారు. అస్రార్ ఖురేషి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శ్రీధర్ బాబు ఎమ్మెల్యేగా అధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు నియామకానికి సహకరించిన మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు యూత్ అధ్యక్షులు కట్కం అశోక్ జడ్పీటిసి గుడాల అరుణ ఎంపీపీ బి రాణి బాయ్ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఇర్మాద్ బాయ్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె సలాఓద్దీన్ యూత్ కాంగ్రెస్ నాయకులకు సీనియర్ నాయకులకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## డా.కోట నీలిమాకు నిరసన సెగ..

**రోడ్డెక్కిన సనత్ నగర్ కాంగ్రెస్ టిక్కెట్ పంచాయితీ..**

**స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలని మహిళల నిరసన**




సనత్ నగర్, అక్టోబర్ 21 (ప్రజామంటలు) : సనత్ నగర్ కాంగ్రెస్ టిక్కెట్ పంచాయితీ రోడ్డెక్కింది..సనత్ నగర్ కాంగ్రెస్ టిక్కెట్ ను స్థానికులకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పలువురు మహిళలు బన్సీలాల్ పేట డివిజన్ లోని జబ్బర్ కాంప్లెక్స్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్, డా.బీఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. అనంతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల సనత్ నగర్ కాంగ్రెస్ టిక్కెట్ ను డా.కోట నీలిమా కు కేటాయిస్తూ అధిష్టానం ప్రకటించగా, దానిని మహిళలు వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీకి చెందిన కోట నీలిమా కు టిక్కెట్ ను ఇస్తే స్థానికంగా నియోజకవర్గ సమస్యలు పట్టించుకునే వారు ఎవరు ఉండరని వారు వాపోయారు. అదే లోకల్ నాయకుడికి కాంగ్రెస్ టిక్కెట్ ను ఇస్తే, ఓడినా, గెలిచినా తమకు అండగా ఉంటారని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రకటించిన అభ్యర్థికి ఇంకా బీ ఫామ్ ఇవ్వనందున, అధిష్టానం పునరాలోచించి, సదరు క్యాండిడేట్ ను మార్చి, ఇప్పటికైన స్థానిక నాయకుడికి బీ ఫామ్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అయితే ఈ మహిళలు సనత్ నగర్ నియోజకవర్గంలోని అన్ని ఆరు డివిజన్ కేంద్రాలు సనత్ నగర్, అమీర్ పేట, బేగంపేట, రాంగోపాల్ పేట, మోండా మార్కెట్ డివిజన్ కేంద్రాల్లో కూడ ఇలాగే నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారం సనత్ నగర్ కాంగ్రెస్ లో కలకలం రేపుతోంది..సరికొత్త చర్చకు దారి తీసింది.

## మహిళ ఉద్యోగులు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



జగిత్యాల అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : బతుకమ్మ సంబరాల స్ఫూర్తితో రానున్న శాసనసభ ఎన్నికలలో మహిళా ఉద్యోగులు భాగస్వామ్యమై, ఎన్నికల ప్రశాంత నిర్వహణకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కోరారు. జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శనివారం సాయంత్రం స్వీప్ ఆధ్వర్యంలో, ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా నిర్వహణలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ సంబురాలలో జిల్లా కలెక్టర్ తో పాటుగా అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్ లత జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్, ఎన్నికల అధికారిణి మాట్లాడుతూ...అందరి బతుకులు బాగుండాలన్న లక్ష్యంతో బతుకమ్మ వేడుకలను నిర్వహించుకుంటామనీ..మహిళలందరూ సంఘటితంగా ఉత్సాహంగా రకరకాల పూలతో పేర్చిన బతుకమ్మతో ఆటలాడుకోవడం మన సాంప్రదాయమన్నారు. అలాగే ఏ కార్యక్రమం విజయవంతం కావాలన్నా... మహిళలదే ప్రధాన పాత్ర అన్నారు. అదే స్ఫూర్తితో రానున్న నవంబర్ 30 న జరిగే పోలింగ్ లో పాల్గొనాలన్నారు. అంతే కాకుండా తమ ఇంట్లోని ఓటర్లు మాత్రమే కాకుండా ఇరుగు పొరుగువారికి కూడా ఓటు హక్కుపై అవగాహన కల్పించి, పోలింగ్ లో పూర్తి స్థాయిలో పాల్గొనాలని ఈ సందర్భంగా కలెక్టర్ , ఎన్నికల అధికారిణి యాస్మిన్ బాషా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత , స్వీప్ నోడల్ అధికారి లక్ష్మి నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగినులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గ దేవి కి పూజలు



జమ్మికుంట అక్టోబర్ 21 (ప్రజా మంటలు) : జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రతిష్టింపజేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. అర్చకులు ప్రసాదాచార్యులు, కిషోర్ ఆచార్యులు, హర్షాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా చండీ హెూమం ను నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న లతోపాటు పట్టణంలోని పలువురు ప్రముఖులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండా

**రఘునాథపల్లి అక్టోబర్ 21(ప్రజామంటలు):** అనునిత్యం ప్రజా సమస్యల కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడేది ఎర్రజెండా అని సిపిఎం పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పేర్కొన్నారు. పార్టీ మండల కమిటీ మైలారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రాపర్తి రాజు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా సమస్యల పరిష్కారంకై అనునిత్యం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఎం అన్నారు. దేశంలో, రాష్ట్రంలో సిపిఎం పార్టీ సూత్రబద్ధమైన రాజకీయ వైఖరితో పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేపడుతుంది. అన్నారు పాలకవర్గాల తప్పుడు విధానాలను ప్రజలలో ఎండగడుతు. దేశంలో బి.జె.పి. అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని దేశ సార్వభౌమాధికారాన్ని రక్షించాలని పోరాడుతున్నామని తెలిపారు . పెరిగిన ధరలను నియంత్రించాలని సామాన్యులకు అందుబాటులో నిత్యవసర సరుకుల ధరలు ఉండేల చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రైతు, కార్మిక ఉద్యోగ, మహిళలు, కూలీలు, విద్యార్థులు, యువజనులు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వృత్తిదారుల హక్కుల సాధన కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు పాటుపడాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ మండల కమిటీ సభ్యులు కదారి ఐలయ్య కాసాని పుల్లయ్య కదారి ఆంజనేయులు ఇంజ వెంకటస్వామి గోలనకొండ చక్రపాణి ఎర్ర బిక్షపతి సంకె రామ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.




## కేబుల్ ఆపరేటర్లకు యజమానులకు అడ్వర్టైజ్మెంట్లు పై అవగాహన



**జగిత్యాల 21 (ప్రజా మంటలు) :** ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ప్రచార కార్యక్రమాలను ఎం.సి.ఎం.సి. అనుమతులతో ప్రసారాలు నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్ సుధీర్ అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ హాల్ లో జిల్లాలోని సిటీ కేబుల్ ఆపరేటర్లు, యజమానులకు ఎన్నికల నిబంధనల మేరకు ప్రసారాలు, అడ్వర్టైజ్ మెంట్లు నిర్వహించుటకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ, సిటీ కేబుల్ లో ప్రసారం చేసే వివరాలు, అడ్వర్టైజ్ మెంట్లకు ఎం.సి.ఎం.సి. ముందస్తు అనుమతులు పొందాలన్నారు. సంబంధిత అనుమతులకు పూర్తి సమాచారం తో నిర్ణీత ప్రోఫార్మాలో దరఖాస్తు చేసుకొనుటకు ఆయా అభ్యర్థులకు తెలియ జేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సి.ఈ. ఒ.రఘు వరన్, డి పి ఆర్ ఓ ఎన్.భీమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం స్వాధీనం



**జగిత్యాల అక్టోబర్ 21 (ప్రజా మంటలు) :** జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, పి.శ్రీధర్, ఆదేశాల మేరకు జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిదిలోని మేడిపల్లి మండలం, కట్లకుంట గ్రామంలోని అక్రమ మద్యం దుకాణాలపై ఎక్సైజ్ సి.ఐ. యస్.ప్రభాకర్ రెడ్డి అద్వర్యంలో దాడులు నిర్వహించి గోలి రమేష్ అనే వ్యక్తి వద్ద నుండి 62.55 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని అతని పై కేసు నమోదు చేయడం జరిగిందని, మద్యం విలువ 68,805 రూపాయలని అధికారులు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్. ఐలు రవి, సరిత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కోరుట్లలో బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత





**కోరుట్ల అక్టోబర్ 21(ప్రజా మంటలు) :** కోరుట్లలో బతుకమ్మ వేడుకలు పట్టణంలోని బాలే నరసయ్య, బొమ్మ లక్ష్మి, వాసవి టెంపుల్, ప్రశాంత్, పిన్నంశెట్టి ఆనంద్ ఇండ్లలో అలంకరించి, బతుకమ్మ పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉల్లాసంగా ఉల్లాసంగా బతుకమ్మ నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దవ వసంత, కోరుట్ల ఎమ్మెల్యే సతీమణి సరోజన, మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్, జడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్, వైస్ ఎంపీపీ చీటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవాని సేవలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా.బోగ శ్రావణి



**జగిత్యాల అక్టోబర్ 21 (ప్రజా మంటలు) :** సారంగాపూర్ మండలంలోని లచ్చక్క పేట గ్రామంలో, బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గాభవాని సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో బిజెపి జగిత్యాల అభ్యర్థి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా.బోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దల గంగరాజాం, మండల యువ మోర్చా అధ్యక్షులు దీటి వెంకటేష్, మండల కోశాధికారి బొమ్మకంటి ప్రమోద్, మాజీ సర్పంచ్ చిట్యాల భూమారెడ్డి, గోపి నవీన్ సంతోష్, కంభం వెంకటరెడ్డి, చెట్లపెల్లి శేఖర్, శంకర్ దుర్గ భవాని సేవా సమితి సభ్యులు బీర్పూర్ మండల అధ్యక్షులు మ్యాడా జనార్దన్, ప్రధాన కార్యదర్శులు ఆడపు రమేష్, అప్పల జలంధర్, ఒబిసి మోర్చా అధ్యక్షులు బసవరాజుల సంతోష్, మండల ఉపాధ్యక్షులు గోక్కుల రాకేష్ ,యువ మోర్చా దుట నరేందర్, బూత్ అధ్యక్షులు ఉయ్యాల స్వామి, శక్తి కేంద్ర ఇన్చార్జి శాఖపురం తిరుపతి, నవ దుర్గా సేవాసమితి సభ్యులు మరియు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## గడిచిన 24 గంటల్లో వాహనాల తనిఖీల్లో

### 31,92లక్షల నగదు, 200.51 లీటర్ల లిక్కర్ స్వాధీనం

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల అక్టోబర్ 21 (ప్రజా మంటలు) :** సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తునామని జిల్లా ఎస్పీ తెలిపారు. గడిచిన 24 గంటలో జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో మొత్తం 31,92,340/- రూపాయలు, 200.51 లీటర్ల విలువ గల లిక్కర్ సుమారుగా అంచనా విలువ 1,02,244 /-రూపాయలు, ఇతర వస్తువులు సుమారుగా అంచనా విలువ 21,000/-, 102.830 గ్రాముల అంచనా విలువ 6,22,835/-రూపాయలు పట్టుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ఎవరైన ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే రసీదు, తగిన పత్రాలు వాటి వివరాలు ఉండాలని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## జగిత్యాలలో చండీ యాగం



**జగిత్యాల అక్టోబర్ 21 (ప్రజా మంటలు) :** పట్టణం కరీంనగర్ రోడ్ లోని భవాని నగర్ దుర్గా సేవా సమితి వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత ముందు 27కుండాలు,1 08 జంటలతో ఈరోజు చండీ హెూమం జరిగింది. కార్యక్రమ నిర్వాహకులు శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి నారాయణరెడ్డి, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, నాగేంద్ర శర్మ, వొడ్నాల శ్రీనివాసు ,అంబాజీ, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగ అన్నదానం

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 21 (ప్రజా మంటలు) :** దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్ష కొండ గ్రామంలో దుర్గ దేవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గాదేవి సేవా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అమర పోలీసులకు ఘన నివాళులు

### నామమాత్ర సంస్మరణ కార్యక్రమాలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి అక్టోబర్ 21 (ప్రజా మంటలు) :** అవిభక్త కరీంనగర్ జిల్లా లోనే ప్రప్రథమంగా పోలీసు స్టేషన్ బయట ప్రజా సహకారంతో ధర్మపురి క్షేత్రంలో నిర్మించిన, పునర్నిర్మాణం జరిగిన పోలీసు అమర వీరుల స్తూపం వద్ద పోలీసుల ఆధ్వర్యంలో అమర వీరులకు నివాళులు అర్పించారు. పీపుల్స్ వార్ ఉద్యమ చరిత్రలో అవిభక్త ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ధర్మపురి క్షేత్రం నుండి బొడ్డున సాయుధ ఎఆర్ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని హతమార్చడం జరిగింది. ఈ నేపథ్యాన్ని దృష్టి యందుంచుకుని క్షేత్రంలో గత సి.ఐ. లు దామెర నర్సయ్య మరియు నల్ల మల్లారెడ్డిల చొరవ ఫలితంగా ఎస్ఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో, పోలీసు అమర వీరుల స్మృత్యర్థం 2005 సంవత్సరంలో స్థూపాన్ని నిర్మించగా, ప్రస్తుతం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసులు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని ముగింపు కార్యక్రమంగా, ధర్మపురి క్షేత్రంలో అమరవీరుల సంస్మరణ దినమైన శనివారం విధి నిర్వహణలో గతంలో అసువులు బాసిన పోలీసుల స్మృతి చిహ్నంగా నిర్మించిన స్థూపం వద్ద, అమర వీరులకు నివాళు లర్పించారు. దివంగత పోలీసులను స్మరిస్తూ ధర్మపురి సిఐ రమణ మూర్తి నేతృత్వంలో, ధర్మపురి ఎస్ఐ దత్తాత్రి ఆధ్వర్యంలో స్మారక స్థూపం వద్ద లాంఛనాలతో పోలీసులు, నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. అమర వీరుల సంస్మరణ దినోత్సవ నేపథ్యాన్ని వివరించారు. అమర పోలీసుల ఆత్మశాంతికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి సీఐ రమణ మూర్తి, ధర్మపురి, బుగ్గారం, గొల్లపల్లి ఎస్ఐలు దత్తాత్రి, సందీప్, నరేష్ , కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ పట్టణ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### నామమాత్ర సంస్మరణ కార్యక్రమాలు

విధి నిర్వహణలో తీవ్రవాదుల చేతులో, ఆసువులు బాసిన అమర పోలీసుల త్యాగాన్ని గుర్తుకు చేసుకుంటూ, వారి ఆత్మలకు శాంతిని చేకూర్చేందుకు నిర్దేశితమైన అమరుల పోలీసుల సంస్మరణ కార్యక్రమాలు ధర్మపురి క్షేత్రంలో నామ మాత్రంగా, ప్రహసనంలా జరిగాయి. జిల్లాలోనే ప్రప్రథమంగా పోలీసు స్టేషన్ బయట ప్రజల విరాళాలతో, సహకారంతో నిర్మించిన పోలీసు అమర వీరుల స్థూపం వద్ద ధర్మపురి సర్కిల్ పరిధిలో విధి నిర్వహణలో ఆసువులు బాసిన పోలీసులు ఆత్మశాంతి కోసం ప్రార్థనలు జరిపి, సంస్మరణ సభ నిర్వహించాల్సి ఉండగా, ఈ కార్యక్రమాన్ని లాంఛన ప్రాయంగానే జరిపారు. సంవత్సరాలుగా ధర్మపురి స్టేషన్లో వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించే పోలీసులు, వాస్తవానికి అమర వీరుల సంస్మరణ వారోత్సవాలనూ ఈ సారి చిన్నచూపు చూశారు. పీపుల్స్ వార్ ఉద్యమ చరిత్రలో రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ధర్మపురి క్షేత్ర నడిబొడ్డున సాయుధ ఎఆర్ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని హతమార్చిన సంఘటన రాష్ట్రవ్యాప్త సంచలనానికి హేతువైంది. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని, 2004 అక్టోబర్ లో అమర వీరుల వారోత్సవాల సందర్భంగా, ప్రజా ప్రతినిధులు, నాయకులు చేసిన సూచనలను అనుసరించి, క్షేత్రంలో పోలీసు అమర వీరుల స్మృత్యర్థం స్థూపాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారో త్సవాలను పు రస్కరించుకుని, ధర్మపురి క్షేత్రంలో, 2005 సంవత్సరంలో అమర వీరుల సంస్మరణ దినమైన ఆకోబర్ 21న, అమర పోలీసుల స్థూపాన్ని ఆవిష్కరించారు. క్షేత్రంలోని, పోలీస్ స్టేషన్ ప్రహరీగోడ సమీపాన చౌరసా లో వాస్తవంగా 2004లోనే సూప నిర్మాణానికి శంకుసాపన జరిపారు. ఈ ప్రాంతంలో హింసలో అసువులు బాసిన పోలీసులు నిర్వహించిన స్థూప నిర్మాణ కార్యక్రమాన్ని నాటి సర్కిల్ ఇన్స్పెక్టర్ దామెర నర్సయ్య లాంఛనంగా ప్రారంభిం చగా, 2005లో సీఐ నల్ల మలా రెడ్డి చొరవతో, ఎస్ఐ కోటేశ్వర్, సిబ్బంది మిగిలిన పనులను పూర్తి గావించారు. రాష్ట్రం లోనే ప్రప్రథమంగా తీవ్రవాదులచే ధర్మపురి క్షేత్ర నడిబొడ్డున , బస్ స్టేషన్ సమీపాన, 1985 జూలై 23వ తేదీన పీపుల్స్ వార్ చే కాల్చి చంపబడిన సాయుధ కానిస్టేబుల్ చల్ల కోమల్ రెడ్డితో పాటు ధర్మపురి మండలంలోని నేరెళ్ళ మరియు సారంగాపూర్ మండలంలోని బట్ట పెల్లి, పోతారం మధ్య రోడుపై 1993 అక్టోబర్ 1వ తేదీన పీపుల్స్ వార్ తీవ్రవాదులు పేల్చిన మందు పాతరలో మృతి చెందిన సారంగాపూర్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ (శ్రీనివాస్ 1515), అదే స్టేషన్లో పని చేసిన శ్రీనివాస్ (పిసి 2290), జగి త్యాల టౌన్లో పనిచేసిన ప్రకాశ్ (పిసి 818) జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో పనిచేసిన రాజయ్య (పిసి176) ల సంస్మరణార్థం వారి పేర్లు చెక్కిన, ఫలకాన్ని ఏర్పాటు చేశారు. సదరు సంస్మరణ స్థూపాన్ని 2004లో నిర్మించ నిర్ణయించి, 2005లో పూర్తి చేసి, ప్రారంభించి, 2006 నుండి ఘనంగా సంస్మరణ సభ నిర్వహిస్తూ వస్తున్నారు.



# వచ్చే వారం కాంగ్రెస్ పూర్తి స్థాయి మానిఫెస్టో

## యువత చూపు కాంగ్రెస్ వైపు - కొమ్మూరి



**జనగామ అక్టోబర్ 21 (ప్రజామంటలు) :** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ పట్టణంలోని వివిధ వార్డు నుంచి యువకులు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో 150 మంది యువకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి యువకులను ఆహ్వానించారు. అనంతరం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుంది అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు.యువ వికాసం పేరుతో విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్య భరోసా కార్డులు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో అన్ని మండలాలలో విద్యార్థుల కోసం ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని మాయ మాటలతో యువకులను మోసం చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోని రాగానే యువకులకు ఉద్యోగ వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు , జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి,మోటె సాగర్, దేవరాజుల పవన్, డి.శ్రవణ్ , లక్ష్మణ్, కె. శ్రవణ్, నితీష్, విజయ కుమార్, సోహెల్, సాయి చరణ్, సాయితేజ, తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు జిల్లాకు రెండు కంపెనీల బిఎస్ఎఫ్


### జిల్లా కలెక్టర్ శివలింగయ్య



**జనగామ అక్టోబర్ 21 (ప్రజామంటలు) :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు- 2023, ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో (2) కంపెనీల బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) బలగాలు చేరుకున్నాయని నిత్యం, స్థానిక పోలీస్ బృందాలతో కలిసి పెట్రోలింగ్, నిర్వహిస్తూ ఉంటుందని ప్రజలు ఎలాంటి ఒత్తిడిలు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎన్నికలలో పాల్గొనేందుకు కృషి చేస్తారని, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డిసిపి సీతారాం తో కలిసి ఒక ప్రకటనలో తెలిపారు.

## సోషల్ మీడియా నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలి

### సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని



**జనగామ అక్టోబర్ 21 (ప్రజామంటలు):** సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వాయిస్ మెసేజ్ లు, వ్యక్తిగత దూషణ లు, ఇతర అభ్యర్థుల ఫోటోలు మార్ఫింగ్ చేయడం, ఎలక్షన్స్ సంబంధిత నియమాలను తప్పుగా ప్రచారం చేయడం, ఏ ఇతర అభ్యంతరకరమైన పోస్టులు పెట్టిన, ఆ పోస్టుకు మద్దతిస్తూ కామెంట్ చేసిన వారిపై , గ్రూప్ అడ్మిన్ పై ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని తెలిపారు. వివిధ పార్టీల కోసం, అభ్యర్థులు సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, యూట్యూబ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, తదితర సామాజిక మాధ్యమాల ద్వారా అనుమతులు లేకుండా ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు, ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని టోల్ ఫ్రీ నెంబర్ (1950) కి కాల్ చేసి ఏదైనా ఫిర్యాదులు చేయవచ్చని ఆమె తెలిపారు, మూడు నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో ఎన్నికల సంఘం సూచనలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు, హెల్ప్ లైన్ నెంబర్స్ జనగామ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం, 7416784671, స్టేషన్ ఘనపూర్, రిటర్నింగ్ అధికారి కార్యాలయం 08711-298066, పాలకుర్తి, రిటర్నింగ్ అధికారి కార్యాలయం, 08716-293571 ఫోన్ చేయాలని కోరారు.

## విశ్వకర్మ యోజన నమోదు



**నర్మెట్ట అక్టోబరు 21 (ప్రజామంటలు):** బిజెపి మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 18 కులాల వారి చేతివృత్తులను అభివృద్ధి చేయడం కోసం తీసుకొచ్చిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన మోడీ బీసీ బందును నర్మెట్ట బిజెపి కార్యాలయంలో నమోదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, అర్హులైన 18 బీసీ కులాల వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అన్ని కులాల క్షేమం కోరే ది మోడీ ప్రభుత్వమే నని, అన్ని కులాల పేదవారు అభివృద్ధి కావాలని సంకల్పంతో విశ్వకర్మ యోజన ని తీసుకొచ్చారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిఅనిల్ కుమార్ బీజేవైఎం మండల అధ్యక్షుడు పూలు రాజు, బిజెపి మండల ఉపాధ్యక్షుడు కొన్నే రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారెంటీలతోపాటు మరికొన్ని హామీలు..!

## మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

## తెలంగాణ కాంగ్రెస్ ఆశావహుల్లో టెన్షన్



**హైదరాబాద్,అక్టోబర్21:** ఇప్పటికే ఆరు గ్యారెంటీల హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో తమదే విజయం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచారం చేస్తూ.. చ్చే ఎన్నికల్లో తమ అధికారం అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీల ప్రకటనతో తమదే అధికారం అని భావిస్తున్న కాంగ్రెస్.. ఈ హామీలు సరిపోవని మరికొన్ని హామీలు ఇచ్చేందుకు మేనిఫెస్టో రూపంలో సిద్ధమవుతోంది.తెలంగాణ ఎన్నికల వేళ ఓటర్లపై రాజకీయ పార్టీలు వరాలు జల్లులు కురిపిస్తామని హామీ ఇస్తున్నాయి. తమ పార్టీకి అధికారం అప్పగిస్తే.. ఏం చేయాలో టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ నీ ఏర్పాటు చేసుకుని మాజీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆ కమిటీ అధ్యక్షుడిగా చేసిన కాంగ్రెస్ పార్టీ ఆ కమిటీ కి మానిఫెస్టో రూపకల్పన పై పూర్తి స్థాయి అధికారాలు ఇచ్చింది. ఇప్పటికే మేనిఫెస్టో రూపకల్పన కోసం అనేక జిల్లాల పర్యటనతో పాటు హైదరాబాద్లో అనేక సంఘాల నుంచి వినతులు తీసుకున్నది మేనిఫెస్టో కమిటీ..అయితే అనేక చర్చిల తర్వాత ఇప్పుడు అమలవుతున్న పథకాలను మరింత మెరుగు పరుస్తూ.. మరికొన్ని విధానపరమైన నిర్ణయాలు, అభివృద్ధి పనుల శంకుస్థాపనకు సంబంధించిన డిటెయిల్ రిపోర్ట్ మేనిఫెస్టోలో ఉంటుందని మేనిఫెస్టో కమిటీ చెబుతోంది. వచ్చే వారం అధికారికంగా మానిఫెస్టో విడుదల చేస్తామని మానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు తెలిపారు. అనేక సమస్యలకు పరిష్కారంతోపాటు కొత్త హామీలు కాంగ్రెస్ పార్టీ ఇవ్వబోతుందని అయిన చెప్పారు. ప్రకటించిన ఆరు గ్యారంటీలు కాకుండా కొత్తగా కొన్ని హామీలు ఉండబోతున్నాయని స్పష్టం చేశారు. మా గ్యారెంటీలు సాధ్యం కాదని బీఆర్ఎస్ చెప్తూనే మా గ్యారెంటీలలో మార్పులు చేసి బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటించింది అని తీవ్రంగా ఆరోపించారు. సింగరేణి కార్మికులతో పాటు ఉద్యోగుల విషయంలోనూ ఒక స్పష్టమైన వైఖరిని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో రూపంలో తెలపాలని అనుకుంటున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. దీంతో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఎటువంటి అంశాలు ఉంటాయని ఆసక్తి నెలకొంది. తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా మారతున్నారు. ఆదిలాబాద్లో హస్తం పార్టీ ఆశావహులు హై టెన్షన్ వాతావరణం కొనసాగుతుంది. కేవలం 3 నియోజకవర్గాలు మాత్రమే టికెట్లు ఫైనల్ కాగా.. మిగిలిన ఏడు నియోజకవర్గాల్లో ఇంకా టికెట్లు ఖరారు కాకపోవడంతో ఉత్కంట రేపుతోంది. కొత్తగా పార్టీలోకి చేరుతున్న తాజా మాజీ ఎమ్మెల్యేలతో పాత నేతల్లో సైతం మరింత పీక్ కు చేరుతుందంట. సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంట్రీతో తమ టికెట్ ఎక్కడ గల్లంతవుతుందో అని తెగ ఆందోళన చెందుతున్నారంట ఉమ్మడి ఆదిలాబాద్ కాంగ్రెస్ ఆశావహులు. మారుతున్న రాజకీయ సమీకరణాలతో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతల్లో కొత్త ఆందోళన మొదలైంది. కనీసం సెకండ్ లిస్టులో అయినా తమ పేర్లు ఉంటాయో లేదో.. ప్రచారం చేసుకోవాలో లేదో అని ఆందోళన చెందుతున్నారు కాంగ్రెస్ నేతలు. అధికార పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంటే.. తాము మాత్రం ఇంటికే పరిమితం కాకతప్పడం లేదని.. ఎప్పుడు ఏ నిమిషాన ఏ సమాచారం వినాల్సి వస్తుందో అని వణికిపోతున్నారంట. ఆయా నియోజకవర్గాల ఆశవాహుల ఆశలు దక్కేనా.. లేదా సిట్టింగ్ ఎమ్మెల్యే లు , మాజీ ఎమ్మెల్యేల ఎంట్రీతో ఆశలు గల్లంతవడం ఖాయమా అన్న అంశాలు ఆసక్తి రేపుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్లోని పదికి పది నియోజకవర్గాల్లో విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది కాంగ్రెస్ అదిష్టానం. అధినాయకత్వం ఆలోచన ఎలా ఉన్నా.. టికెట్ల ఖరారు ఆలస్యం అవుతుండటంతో ఆశావహుల్లో మాత్రం టెన్షన్ పీక్స్ చేరుతుంది. ఫస్ట్ లిస్ట్ లో ఎలాంటి వర్గపోరు లేని మంచిర్యాల, బెల్లంపల్లి, నిర్మల్ స్థానాలను మాత్రమే ఖరారు చేసింది అధిష్టానం. మిగిలిన ఏడింటిలో టికెట్ పోటీ తీవ్రంగా ఉండటం, వర్గ పోరు అంతకు మించి అన్నట్లుగా ఉండటం.. ఇది చాలదన్నట్టు బీఆర్ఎస్లో టికెట్ దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం హస్తం తీర్థం పుచ్చుకోవడంతో ఉత్కంఠ రేకెత్తిస్తోంది. కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించే రెండవ లిస్ట్ పై హై టెన్షన్ నెలకొంది. ఎవరికి టికెట్ దక్కుతుందో.. ఎవరి బరిలో నిలుస్తారో.. టికెట్ రాకపోతే మా పరిస్థితి ఏంటో.. అన్న ఆందోళనే ఆశావహుల్లో కనిపిస్తోంది. దీంతో ప్రచారానికి పులిస్టాప్ పెట్టి అధిష్టానం కబురు కోసం ఎదురుచూస్తున్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎన్ఆర్ఐ నేత కంది శ్రీనివాస్ రెడ్డి, బోథ్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఖానాపూర్ లో సిట్టింగ్ ఎమ్మెల్యే రేఖానాయక్, ఆసిఫాబాద్ లో శ్యాంనాయక్ , ముథోల్ లో మాజీ ఎమ్మెల్యే నారయణ రావు పటేల్ల ఎంట్రీతో ఇన్నాళ్లు తమకే టికెట్ పక్కా అనుకుని గల్లీ గల్లీ చుట్టేసిన నేతలు డైలామాలో పడక తప్పలేదు. పారాచూట్ నేతలకే టికెట్లు దక్కితే.. ఇక మా దారి గోదారే అన్న ఆవేదన సైతం వ్యక్తం చేస్తున్నారు. దీంతో నిన్న మొన్నటి వరకు విస్తృతంగా గడపకు గడపకు ప్రచారం చేసిన నేతలు సైతం టికెట్ల ప్రకటన వరకు ఎదురు చూడాల్సిందే అని సైలెంట్ అయిపోయారంట. ఒక వేళ టికెట్ రాకుంటే ఏం చేయాలన్న విషయంపై అనుచరులు, కార్యకర్తలతో విస్తృత చర్చలు సైతం కొనసాగిస్తున్నారంట. మరోవైపు కామ్రేడ్లతో పొత్తుల నేపథ్యంలో చెన్నూరు నియోజక వర్గం సీపీఐకి వెళ్లనుందన్న సమాచారంతో ఇన్నాళ్ళు కోటి ఆశలతో ఉన్న కాంగ్రెస్ క్యాడర్ చెన్నూరు విషయంలో తీవ్ర ఆవేధనతో కొనసాగుతుంది. టికెట్ గల్లంతు సమాచారంతో ఇన్నాళ్లు గల్లీ గల్లీ చుట్టేసిన నేతలు ఒక్కసారిగా డీలా పడిపోక తప్పలేదు. టఉమ్మడి ఆదిలాబాద్ లో మెజారిటీ స్థానంలో నెగ్గాల్సిందే అనే అంచనాలతో ఉన్న హస్తం అధిష్టానం.. చివరికి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో.. ఎందరు ఆశావహుల ఆశలను ఆవిరి చేస్తుందో ఎవరికి పట్టం కడుతుందో చూడాలి..!

## ఎమ్మెల్యే తనను చంపేందుకు ప్రయత్నం

### సుపారీ గ్యాంగ్ ను రంగంలోకి దింపారు

### మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు

### సంచలన వ్యాఖ్యలు

**మంచిర్యాల,అక్టోబర్21:** ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే తనను చంపాలని సుపారీ గ్యాంగ్ పక్కా రాష్ట్రాల నుండి రంగంలోకి దింపారని.. జిల్లాలో అలజడి రేపి లబ్ది పొందాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆ మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలు ఇప్పుడు ఆ నియోజకవర్గం వర్గంలో తీవ్ర చర్చకుదారితీశాయి. ఇంతకీ ఎవరా నేత.. ఆయన చేసిన ఆరోపణల్లో నిజమెంత. మంచిర్యాలలో మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు సిట్టింగ్ ఎమ్మెల్యే కం బీఆర్ఎస్ అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు పై సంచలన ఆరోపణలు చేశారు. తనను హతగయ చేసేందుకు నియోజక వర్గంలో విద్వంసం సృష్టించేందుకు.. ఎమ్మెల్యే దివాకర్ రావు ఆయన కొడుకు విజిత్ రావు కలిసి కుట్రలు పన్నారని.. రాయలసీమ, ఆంధ్ర ప్రాంతం నుంచి సుపారీ గ్యాంగ్ ను రంగంలోకి దింపారని సంచలన ఆరోపణలు చేశారు. మంచిర్యాల నియోజక వర్గంలో ఘర్షణలు చెలరేగేలా చేసి శవరాజకీయాలతో లబ్ది పొందాలని కుట్రలు పన్నుతున్నారని ఎమ్మెల్యే దివాకర్ రావు పై మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ మంచిర్యాల అభ్యర్థి ప్రేంసాగర్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రేమ్ సాగర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని గమనించిన ఎమ్మెల్యే దివాకర్ రావు.. గుంటూరు, కర్నూల్ నుంచి గుండాలను తీసుకువచ్చాడని.. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే వారికి రెండు నెలలుగా ఆశ్రయం ఇచ్చాడని.. వారి అడ్రస్ లతో వివరించారు మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్ రావు. రానున్న ఎన్నికల్లో గొడవలు, అలజడలు సృష్టించి మంచిర్యాల జిల్లా ప్రజలను భయపెట్టేందుకు భారీ కుట్ర పన్నారని ఆరోపించారు. రెండు రోజుల క్రితం వారి ఆచూకీ బయటపడడంతో మకాం మార్చారని%ొా% తనపై భౌతిక దాడులు చేయాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే దివాకర్ రావు పాలనలో నియోజకవర్గం లో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగాయని.. యువత మత్తుకు బానిసలు అయ్యారని ఆరోపించారు. మంచిర్యాల లో ఈయన పాలనలో నడి రోడ్డు సుపారీ హత్యలు జరిగాయని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ముందు పట్టపగలు బహిరంగంగా మహిళను హత్య చేశారని.. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మహిళను దారుణంగా హత్య చేశారని.. రియల్ ఎస్టేట్ గొడవలో ఆయన బంధువు సైతం హత్యకు గురయ్యారని.. ఇవన్నీ సుపారీ హత్యలే అని.. మరోసారి అలాంటి అలజడినే ఈ ఎన్నికల సమయంలో చేయాలని కుట్రలు పన్నారని ఆరోపించారు ప్రేంసాగర్ రావు.అయితే ప్రేంసాగర్ రావు చేసిన కామెంట్స్ పై ఎమ్మెల్యే దివాకర్ రావు ఎలా స్పందిస్తారన్నది నియోజకవర్గం లో హాట్ టాపిక్ గా మారింది. ఎన్నికల సమయంలో చేసిన కామెంట్స్ కావడంతో ఎలక్షన్ కమిషన్ ఫోకస్ చేస్తుందా.. ? ఈ కామెంట్స్ ను సీరియస్ గా తీసుకుంటుందా లేదా చూడాలి.

## భూమిని కాపాడుకొందాం..

### ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేదిద్దాం

### సిఎస్ శాంతి కుమారి పిలుపు

**హైదరాబాద్,అక్టోబర్21:** పర్యావరణానికి ప్రమాదంగా మారిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా నిషేదించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పిలుపునిచ్చారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగం నిషేధంపై డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయం లో ఒకరోజు వర్క్ షాప్ను ఆమె ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ రాజీవ్ శర్మ తోపాటు సచివాలయంలోని వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువుల వాడకాన్నిఅలవాటు చేసుకోవాలని సూచించారు.

సీఎస్ శాంతి కుమారి. ప్లాస్టిక్ నిషేధం పై ఇప్పటికే ప్రభుత్వం పలు ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్లాస్టిక్ నిషేధాన్ని సచివాలయ స్థాయిలో స్వచ్ఛందంగా పాటించడం ద్వారా ఆదర్శంగా నిలవాలని కార్యదర్శులకు సూచించారు. ప్రస్తుతం వినియోగిస్తున్న ప్లాస్టిక్ లో కేవలం 9 శాతం మాత్రమే రీ-సైక్లింగ్ జరుగుతోందని, మిగిలిన ప్లాస్టిక్ వ్యర్థాలు నాలాలు, చెరువులు, నదీ జలాల్లో కలుస్తూ జీవనానికి పెను ముప్పుగా పరిణమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే, రాష్ట్రంలోని 142 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 17 లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై పౌరులను చైతన్య పరుస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, ప్రతీ గ్రామంలో చెత్త నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేస్తున్నామని వివరించారు.సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని సచివాలయంలో స్వచ్ఛందంగా నిషేధించి, ప్రత్యామ్నాయాలను వాడడం ద్వారా కార్యదర్శుల నుండి, ప్రతీ అధికారి, ఉద్యోగులు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.

ప్రధానంగా, వాటర్ బాటిళ్లు, కవర్లు, ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, స్ట్రాలలో ప్లాస్టిక్ ఎక్కువగా వాడుతున్నారని, వీటి స్థానంలో స్టీల్, పింగాణీ వస్తువులు వాడాలని కోరారు. కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల ఇది సాధ్యం కాదని, స్వచ్ఛందంగా సామాజిక బాధ్యతతో పాటించాలని అన్నారు. ఇక రాష్ట్రాన్ని సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతతో వ్యక్తిగతంగా కృషి చేయాలని కాలుష్య నివారణ మండలి చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ పిలుపునిచ్చారు. ప్లాటిక్ నిషేధంపై ఇప్పటికే జిల్లా స్థాయిలో కమిటీలున్నాయని, ప్రజా చైతన్య కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో చేపట్టాలని తెలిపారు.ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో వినియోగించే ప్రత్యామ్నాయ వస్తువులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను సి.ఎస్ శాంతి కుమారి ప్రారంభించగా, ఈ వర్క్ షాప్ కు హాజరైన కార్యదర్శులు, ఉన్నతాధికారులు సందర్శించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి భూమిని కాపాడుకొందాం అనే నినాదంతో రూపొందించిన పోస్టర్ ను ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు రాజీవ్ శర్మ ఆవిష్కరించారు.

## మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లో భగ్గుమన్న ఆసమ్మతి

**బద్నగర్,అక్టోబర్21:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ తన రెండవ జాబితాను అక్టోబర్ 19న విడుదల చేసింది. అప్పటి నుంచి ఆ పార్టీ చాలా చోట్ల అసమ్మతిని ఎదుర్కొంటోంది. నిజానికి ఆరుగురు కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇవ్వలేదు. దీంతో రాష్ట్రంలోని ఈ ఎమ్మెల్యేలు పార్టీపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు.నవంబర్ 2020లో జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికల్లో జ్యోతిరాదిత్య సింధియా విధేయులపై నలుగురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు గెలిచారు. వీరిలో సుమావాలి ఎమ్మెల్యే అజబ్ సింగ్ కుష్వాహ్, బియోరా ఎమ్మెల్యే రామచంద్ర దాంగి, గోహద్‌కు చెందిన మేవరం జాతవ్, మోరెనాకు చెందిన రాకేష్ మావై ఉన్నారు. ఈ జాబితాలో చేర్చిన ఎమ్మెల్యేలలో బద్నగర్ స్థానం నుండి మురళీ మోర్వాల్, సెంద్వా స్థానం నుండి గ్యార్సీలాల్ రావత్ కూడా ఉన్నారు.ఇదిలా ఉండగా, తనకు టికెట్ కేటాయించకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేసిన రాకేష్ మావై. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ కమల్ నాథ్‌ను నిలదీసేందుకు సిద్ధమయ్యారు. ఏం తప్పు చేశానని టిక్కెట్ ఇవ్వలేదని మండిపడ్డారు. 2020లో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఉప ఎన్నికలో గెలిచారు. అయితే తనకు తన కుటుంబానికి బీజేపీ నేత సింధియాతో సంబంధాలు ఉండటం తప్పా అని ప్రశ్నించారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తనని, విద్యార్థి దశ నుంచి పార్టీతో అనుబంధం కలిగి ఉన్నానన్నారు. ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్‌లో కూడా పనిచేశానన్నారు. ఇతర అభ్యర్థుల్లా బిఎస్పి, బిజెపి నుంచి పార్టీలోకి రాలేదని మండిపడ్డ రాకేష్.. 2018లో జిల్లా నుండి పంచాయతీ చీఫ్ ఎన్నికలో గెలిచాను, పంచాయతీ ఎన్నికల నుండి అసెంబ్లీ ఎన్నికల వరకు ఎనిమిది సార్లు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నడూ ఓడిపోలేదు, అప్పుడు పార్టీ ఎందుకు విశ్వసించడం లేదు? అని ప్రశ్నించారు. మరో సీనియర్ నేత మురళీ మోర్వాల్ కూడా కాంగ్రెస్ అధిష్టానం తీరుపై ఫైరయ్యారు. బీజేపీలో చేరేందుకు రూ.40 కోట్లు ఆఫర్ చేశారని, అయితే తాను కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగానే ఉన్నానని మురళీ మోర్వాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకుండా చేసిన ద్రోహాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని ఆయన మండిపడ్డారు. అంతర్గత సర్వే ఆధారంగా బద్నగర్ నుంచి రాజేంద్రసింగ్ సోలంకీ, సెంద్వా నుంచి మోంటు సోలంకీ, సుమావాలిలో కుల్‌దీప్ సికర్వార్, బియోరాలో పురుషోత్తం డాంగీ, గోహద్‌లో కాశవ్ దేశాయ్, మొరెనాలను బరిలోకి దింపడం గమనార్హం. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చీఫ్ దినేష్ సింగ్ గుర్జర్‌కు టిక్కెట్ ఇచ్చారు.

## ఆకట్టుకుంటున్న మంగళవారం టీజర్

పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'మంగళవారం'.క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి 'ఆర్ఎక్స్ 100' ఫేం అజయ్ భూపతి దర్శకుడు. తెలుగు, తమిళ, మలయాళం. కన్నడ, హిందీ భాషల్లో నవంబర్ 17న ఈ సినిమా విడుదల కానుంది. 'మంగళవారం' సినిమా ట్రైలర్‌ను శనివారం మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే గ్రామీణ నేపథ్యంలో వరుస హత్యల ఇతివృత్తంతో సాగే కథలాగా ఉంది. ప్రతి మంగళవారం ఆ గ్రామంలో జరిగే మరణాలకు కారణం ఏంటి? అన్నది సస్పెన్స్ గా చూపించారు. ఈ చిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించిన మెగాస్టార్ చిరంజీవి ట్విట్టర్ వేదికగా చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. "మంగళవారం' సినిమా నిర్మాతలు స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ నాకు సన్నిహితులు. స్వాతిరెడ్డి ఎంతో డైనమిక్ అమ్మాయి. మా అమ్మాయి శ్రీజకి మంచి స్నేహితురాలు.

prajamantalau daily pages (21-10)_times of varha main (13-2).qxd 10/22/2023 12:02 AM Page 7





## శ్రీవిష్ణు హీరోయిన్‌కు అస్వస్థత

శ్రీవిష్ణు హీరోగా నటించిన 'రాజ రాజ చోర' సినిమాతో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి సునైన. సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండే ఈమె తాజాగా పెట్టిన ఓ పోస్ట్ నెటిజన్లను షాక్‌కి గురి చేసింది. ఇటీవల సునైనా చేతికి సెలైన్ పెట్టుకుని ఆస్పత్రి బెడ్‌పై పడుకుని ఉన్న ఫొటోను నెట్టింట షేర్ చేయడంతో ఆమె అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఆస్పత్రిలో చేరడానికి కారణం ఏంటనేది చెప్పలేదు కానీ త్వరలోనే సా?ట్రంగ్ అయ్యి తిరిగి వస్తాను' అని ఫొటో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ చూసిన కొందరు నెటిజన్లు సునైన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. వైరల్ ఫీవర్ కారణంగా ఆమె ఆస్పత్రిలో చేరిందని చెబుతున్నారు. 2005లో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సునైన తమిళ చిత్రాల్లో ఎక్కువ నటించింది. తాజాగా ఆమె నటించిన చిత్రం 'రెజీనా'. 'అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.



# డ్రీమ్ ప్రాజెక్ట్ కి నయనతార సైన్

## రెమ్యునరేషన్ ఎంతో తెలుసా?

మరో ? లేడి సూపర్ స్టార్ నయనతార జోరు మామూలుగా లేదు. ఇటివలే షారుక్ ఖాన్ 'జవాన్'తో నేషనల్ వైడ్ బ్లాక్ బస్టర్ ని అందుకుంది. ఇప్పుడు మరో డ్రీమ్ ప్రాజెక్ట్ కి సైన్ చేస్తోంది. కమల్ హాసన్, మణిరత్నం కలయికలో ఓ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో కథానాయికగా నయనతార ని ఎంచుకున్నారు మేకర్స్. ఇప్పటివరకూ దాదాపు అగ్ర కథానాయకులందరితో జోడి కట్టింది నయన్. కానీ కమల్ హాసన్ తో నటించే అవకాశం రాలేదు. కమల్ హాసన్ తో పని చేయడం తన డ్రీమ్ అని చాలా సందర్భాల్లో చెప్పింది. ఇప్పుడా డ్రీమ్ తీరబోతుంది. అయితే ఈ సినిమా కోసం నయనతార రేమ్యునిరేషన్ రికార్డ్ రేంజ్ లో వుంది. జవాన్ కోసం దాదాపు 10కోట్లు తీసుకుంది నయన్. ఇప్పుడు కమల్ హాసన్ సినిమాకి రేమ్యునిరేషన్ మరింత పెంచింది. 12 కోట్ల రూపాయిలు ఈ సినిమా కోసం రేమ్యునిరేషన్ గా అందుకోనుందని సమాచారం. ఈ రేంజ్ లో రేమ్యునిరేషన్ తీసుకుంటున్న తొలి సౌత్ హీరోయిన్ గా కూడా రికార్డ్ క్రియేట్ చేసింది నయన్. కమల్ హాసన్ మణిరత్నం కలసి గతంలో 'నాయకుడు' చిత్రంతో అలరించారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత మళ్ళీ కలసి చేస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు వున్నాయి.

# మళ్లీ బేబి కాంబో రాబోతుందా..?

### ఆకట్టుకుంటున్న పోస్టర్

ఈ ఇయర్ టాలీవుడ్ కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన సినిమా 'బేబి'. ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా.. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని ఘన విజయం సాధించింది. ఇప్పుడీ బ్లాక్‌బస్టర్ కాంబో (ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య) మళ్లీ రిపీట్ కాబోతోంది. 'బేబి'తో 100 కోట్ల గ్రాసింగ్ ప్రొడక్షన్ హౌస్‌గా మారిన మాస్ మూవీ మేకర్స్ , 'కలర్ ఫొటో'తో నేషనల్ అవార్డ్ గెల్చుకున్న అమృతా ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనను తెలియజేస్తూ మేకర్స్ ఓ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో సముద్రం ఒడ్డున వైష్ణవి చైతన్య పడవపై కూర్చుని బాధపడుతుండగా.. ఆనంద్ దేవరకొండ తనని చేతులలోకి తీసుకుని ఓదార్చే ప్రయత్నం చేస్తున్నారు. పోస్టర్ చూస్తుంటే ఇది కూడా ఓ మంచి క్లాసిక్ లవ్ స్టోరీ అనేది అర్థమవుతోంది. 'బేబి' సినిమాను యూత్ ఫుల్ ఎమోషనల్ ఎంటర్ టైనర్‌గా రూపొందించి మెగాస్టార్ చిరంజీవి నుంచి సాధారణ ప్రేక్షకుల వరకు అందరి ప్రశంసలు అందుకున్న దర్శకుడు సాయి రాజేశ్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు అందిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్‌కేఎన్‌తో కలిసి సాయి రాజేష్ ప్రొడ్యూసర్ గానూ వ్యవహరిస్తున్నారు. నూతన దర్శకుడు రవి నంబూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారు.



## మహాభారత కాన్సెప్ట్‌తో కశ్మీర్‌ఫైల్ దర్శకుడి కొత్త సినిమా

### సినిమాపై భారీ అంచనాలు

ది కశ్మీర్ ఫైల్స్ సినిమాతో వివేక్ అగ్నిహోత్రి సృష్టించిన రికార్డులు అంతా ఇంతా కాదు. చిన్న సినిమాగా రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర కళ్లు చెదిరే కలెక్షన్‌లు కొల్లగొట్టింది. గతేడాది ఫిబ్రవరి చివరి వారంలో రిలీజైన ఈ సినిమా ఏకంగా రూ.350 కోట్లు కొల్లగొట్టి హిందీ నాట సరికొత్త రికార్డులు నెలకొల్పింది. ప్రాపగాండ సినిమా అని, కశ్మీరీ పండిట్ల ఊచకోత గురించి ఒకవైపే చెప్పారని ఎన్ని కామెంట్లు వచ్చినా.. జనాలు మాత్రం ఎగబడి మరీ సినిమా చూశారు. దక్షిణాదిన పెద్దగా ఆడలేదు కానీ.. ఉత్తరాదిన మాత్రం దాదాపు నెల రోజుల పాటు చాలా చోట్ల హౌజ్‌ఫుల్ బోర్డులు పడ్డాయి. ఇక అలాంటి హిట్టు సినిమా తర్వాత ది వాక్సిన్ వార్ అనే సినిమాతో ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అగ్నిహోత్రి. ఈ సినిమా తొలివారమే టప్పా కట్టేసింది. నిజానికి ఈ సినిమాకు రివ్యూలు పాజిటీవ్ గానే వచ్చాయి. అయితే చేదు జ్ఞాపకాల్ని మిగిల్చిన కరోనా మహమ్మారి కాన్సెప్ట్‌తో సినిమా అనే సరికి ఎవ్వరిలో పెద్దగా ఇంట్రెస్ట్ లేదు. పాన్ ఇండియా లెవల్లో రిలీజైన ఈ సినిమా ఫైనల్ రన్‌లో పోస్టర్ ఖర్చులను కూడా వెనక్కి తీసుకురాలేకపోయింది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ దర్శకుడు తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఇక ఈ సారి మహాభారతం వంటి ఎపిక్ స్టోరీని సినిమాగా తెరకెక్కించడానికి సిద్దమయ్యాడు. అత్యధికంగా అమ్ముడయన నోవెల్‌గా ప్రసిద్ధిగాంచిన పర్వను బేస్ చేసుకుని వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. మూడు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు పల్లవి జోషి నిర్మాత. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. ఇక ఈ సినిమా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్నట్లు టాక్. అంతేకాకుండా దాదాపుగా ది కాశ్మీర్ ఫైల్స్, ది వ్యాక్సిన్ వార్ సినిమాల్లోని నటీనటులనే ఈ ప్రాజెక్ట్‌లో తీసుకోబోతున్నారట. మహాభారతం వంటి ఎపిక్ డ్రామా సినిమాగా రూపొందుతుందంటే అందరిలోనూ తీవ్ర అంచనాలు నెలకొంటాయి. మరి ఆ అంచనాలను వివేక్ అగ్నిహోత్రి అందుకుంటాడా లేదా చూడాలి.

# పాండ్యా స్థానంలో షమీ బెస్ట్ : హర్భజన్ సింగ్

ఆదివారం ప్రపంచకప్?లో భాగంగా న్యూజిలాండ్?తో ఇండియా తలపడనుంది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న ఇరుజట్లు అమీతుమీ తేల్చుకోనున్నారు. రేపటి ఈ మ్యాచ్?లో ఏదొక జట్టు విజయం సాధిస్తే..అగ్రస్థానంలో నిలుస్తుంది. అందుకోసం ఇరుజట్ల మధ్య ఆసక్తికర పోరు ఉంటుంది. ఇదిలా ఉంటే ఈ మ్యాచ్ ధర్మశాలలో జరుగనుంది. అందుకోసం ఇరు టీమ్?లు అక్కడికి చేరుకుని ప్రాక్టీస్ చేస్తున్నాయి. ఆల్ రౌండర్ హార్థిక్ పాండ్యా ఆడటం లేదు. బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్?లో ఆయన కాలి చీలమండకు గాయం అయింది. కనీసం వారం రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. దీంతో తదుపరి మ్యాచ్?కు పాండ్యా ఆడటం లేదని బీసీసీఐ కూడా తెలిపింది. దీంతో హార్థిక్ స్థానంలో కెప్టెన్, కోచ్ ఎవరికి అవకాశం కల్పిస్తారన్నది ఆసక్తిగా మారింది. అయితే హార్థిక్ స్థానాన్ని ఎవరైతే న్యాయం చేస్తాడన్నది టీమిండియా మాజీ బౌలర్ హర్భజన్ సింగ్ కీలక సూచనలు చేశాడు. హార్థిక్ పాండ్యా లేని లోటును భర్తీ చేసుకోవడం కోసం టీమ్?లో రెండు మార్పులు అవసరమని భజ్జీ సూచించాడు. ధర్మశాల పిచ్ ఎక్కువగా స్వింగ్ అవుతుందని.. ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కు బదులు సీమర్ మహమ్మద్ షమీకి అవకాశం కల్పించాలని తెలిపాడు. అంతేకాకుండా.. 6వ స్థానంలో ఇషాన్ కిషన్ లేదా సూర్యకుమార్ యాదవ్?ను ఆడించాలని పేర్కొన్నాడు. ఈ పిచ్?పై శార్దుల్ బౌలింగ్ కంటే మహమ్మద్ షమీ బౌలింగ్ బాగా వేయగలడని, స్వింగ్ అవుతుందని చెప్పాడు. అయితే రేపటి మ్యాచ్?లో ఏ ఆటగాడికి చోటు దక్కుతుందో చూడాలి.





# ఐపీఎల్ 2024 సీజన్ ఇండియాలోనేనా?

ఐపీఎల్ అంటే క్రికెట్ లవర్స్?కు పండగే. ఏడాదికోసారి జరిగే ఈ మ్యాచ్?ల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. అయితే కరోనా సమయంలో భారత్?లో ఐపీఎల్ నిర్వహించలేదు. ఐపీఎల్ 2024 సీజన్ కూడా వేరే దేశాల్లో జరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీంతో క్రికెట్ ఫ్యాన్స్?కు ఇదొక చేదువార్తలా చెప్పవచ్చు. ఐపీఎల్ భారత్?లో జరగకపోవడానికి గల కారణాలేంటంటే.. వచ్చే ఏడాదే భారత్?లో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సరిగ్గా ఐపీఎల్ జరిగే సమయంలోనే ఎన్నికలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా ఐపీఎల్‌ను భారత్‌లో కాకుండా వేరే దేశంలో నిర్వహించవచ్చని భావిస్తున్నారు. 2009లో జరిగిన ఐపీఎల్?లో లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. దీంతో కొన్నిచోట్ల గొడవలు జరిగాయి. దీంతో ఇండియాలో కాకుండా.. వేదికను దక్షిణాఫ్రికాకు మార్చారు. అయితే ఐపీఎల్ 2024 మ్యాచ్ లను కూడా ఇండియా నుండి వేరే దేశానికి మార్చడానికి చర్చలు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే ఐపీఎల్ చైర్మన్ ఈ చర్చలకు ముగింపు పలికారు. ఐపీఎల్ 2024 భారత్‌లోనే నిర్వహిస్తామని ఛైర్మన్ అరుణ్ సింగ్ ఠాకూర్ సూచించారు.

ఓ వార్త కథనం ప్రకారం.. ఐపీఎల్‌కు లోక్‌సభ ఎన్నికలు ఎటువంటి ఆటంకం కాబోవని అరుణ్ ఠాకూర్ అన్నారు. ఐపీఎల్ ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన టీ20 లీగ్ అని.. ఈ లీగ్ బీసీసీఐకి దానితో సంబంధం ఉన్న వ్యక్తులందరికీ చాలా డబ్బును సంపాదించి పెడుతుందని తెలిపారు. ఇదిలా ఉంటే.. ఈ ఏడాది ఏప్రిల్, మేలో ఐపీఎల్ నిర్వహించేందుకు బోర్డు ప్రపంచ కప్‌ను వాయిదా వేసింది. అయితే ఐపీఎల్ 2024 ఇండియాలో నిర్వహించే అవకాశం చాలా ఎక్కువగా ఉంది. లోక్‌సభ ఎన్నికల కారణంగా నిర్వహించబడకపోతే దక్షిణాఫ్రికా, యూఏఈ దేశాలకు షిఫ్ట్ చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## షాహీన్ అఫ్రిదిపై ఇర్ఫాన్ పఠాన్ ప్రశంసల జల్లు

ప్రపంచకప్ 2023లో భాగంగా.. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో పాకిస్తాన్ స్టార్ బౌలర్ రెచ్చిపోయాడు. బెంగళూరులోని ఎం చిన్నస్వామి స్టేడియంలో షాహీన్ షా అఫ్రిది 5 వికెట్లు తీశాడు. ఒకవైపు ఈ ఫ్లాట్ వికెట్‌పై పాక్ బౌలర్లు చాలా పరుగులు సమర్పించుకుంటే.. కేవలం షాహీన్ మాత్రం అద్భుతంగా బౌలింగ్ చేసి కంగారలను మట్టికరిపించాడు. దీంతో షాహీన్ అఫ్రిదీ బౌలింగ్ పై భారత మాజీ దిగ్గజం ఇర్ఫాన్ పఠాన్‌తో పాటు పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 367 పరుగులు చేసింది. ఇందులో షాహీన్ అఫ్రిది 10 ఓవర్లలో 5.40 ఎకానమీ వద్ద 54 పరుగులు ఇచ్చి ఐదుగురిని ఔట్ చేశాడు. డేవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్ భాగస్వామ్యాన్ని షాహీన్ బ్రేక్ చేశాడు. అంతేకాకుండా మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్‌లను ఔట్ చేశాడు. షాహీన్ అద్భుత ప్రదర్శనపై భారత మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ లో ఇలా వ్రాశాడు. "బెంగళూరులోని ఈ ఫ్లాట్ పిచ్‌పై షాహీన్ 5 వికెట్లు తీయడం గొప్ప అని చెప్పుకొచ్చాడు. కేవలం షాహీన్ తప్ప.. మిగ తా బౌలర్లు ఫెయిలయ్యారని విమర్శించాడు. మిగతా నెటిజన్లు కూడా స్పందించారు. "ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాపై షాహీన్ అఫ్రిది 5 వికెట్లు పడగొట్టాడు. చిన్నస్వామిలో డేగ అని రాసుకొచ్చారు. అటు పాకిస్థాన్ మాజీ బ్యాట్స్‌మెన్ మహ్మద్ హఫీజ్ కూడా షాహీన్‌పై ప్రశంసలు కురిపించాడు. షాహీన్ ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడాడు. తొలి మూడు మ్యాచ్‌ల్లో 4 వికెట్లు మాత్రమే తీశాడు. ఇప్పుడు ఆస్ట్రేలియాపై 5 వికెట్లు తీయడంతో వికెట్ల సంఖ్య 9కి చేరుకుంది. 4 మ్యాచ్‌ల్లో 21.44 సగటుతో 9 వికెట్లతో.. టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన ఉమ్మడి మూడో బౌలర్‌గా షాహీన్ నిలిచాడు. న్యూజిలాండ్‌కు చెందిన మాట్ హెన్రీ కూడా 4 మ్యాచ్‌ల్లో 9 వికెట్లు పడగొట్టాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com